



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 78 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం | 27 | నవంబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## పవన్ నోట
# శాంతి భద్రతల మాట!

### రాజ్యాంగ దినోత్సవం వేళ ట్వీట్..! డిలీట్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో శాంతి భద్రతలకు సంబంధించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గతంలో చేసిన వ్యాఖ్యలు, ట్వీట్లు ఏ రేంజ్ లో వైరల్ అయ్యాయో అందరూ చూశారు. అప్పట్లో రాష్ట్రంలో శాంతి భద్రతల్ని కాపాడలేకపోతే తప్పుకోవాలని, తానే హోంమంత్రి బాధ్యతలు తీసుకుంటానని, చర్యలు తీసుకోమంటే పోలీసులు కుల,మతాల ప్రస్తావన చేస్తున్నారని పవన్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. వాటి దెబ్బకు ప్రభుత్వమే ఆత్మరక్షణలో పడాల్సి వచ్చింది. తర్వాత ఆ గొడవ సద్దుమణిగింది. ఇప్పుడు మరోసారి జనసేనాని పవన్ కళ్యాణ్ శాంతి భద్రతల అంశాన్ని మళ్లీ కెలికారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ ట్వీట్ పెట్టారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శాంతి భద్రతల అవసరాన్ని గుర్తు చేస్తూ పవన్ కళ్యాణ్ ఈ ట్వీట్ చేశారు. దీంతో పవన్ ట్వీట్ వైరల్ అవుతోంది. ఈ ట్వీట్ లో పవన్ శాంతి భద్రతలపై రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ మిగతా 2లో.. 2



## ఏపీలో ఉద్యోగులకు
## సీఎం చంద్రబాబు
# బంపర్ ఆఫర్

### 6 గంటల తర్వాత వెళ్లిపోండి

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు ఇవాళ గుడ్ న్యూస్ చెప్పారు. ముఖ్యంగా పని ఒత్తిడిలో పడి కుటుంబాల్ని నిర్లక్ష్యం చేస్తున్న, ఆరోగ్యం పాడు చేసుకుంటున్న ఉద్యోగులకు చంద్రబాబు చెప్పిన న్యూస్ కచ్చితంగా శుభవార్త కాబోతోంది. రాష్ట్రంలో ఉద్యోగులు సాయంత్రం ఆరు గంటల తర్వాత ఆఫీసు వదిలి ఇళ్లకు వెళ్లిపోవాలని సీఎం చంద్రబాబు ఇవాళ సలహా ఇచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చంద్రబాబు ఉద్యోగులకు ఈ బంపర్ ఆఫర్ ఇచ్చారు. రాష్ట్రంలో ఉద్యోగులంతా స్మార్ట్ వర్క్ చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల తర్వాత ఆఫీస్‌లో ఉండొద్దని వారికి సూచించారు. అలాగే తాను కూడా 6 గంటలకే సచివాలయం నుంచి వెళ్లిపోతానని వారికి తెలిపారు. ఉద్యోగులు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని మిగతా 2లో.. 2

## చిన్మయ వర్సెస్ హసీనా
## మోడీకి
# పీఠముడి


### బంగ్లాదేశ్‌తో పెద్ద చిక్కు!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
భారత్‌కు పొరుగున ఉన్న మిత్ర దేశం బంగ్లాదేశ్. నిన్న మొన్నటి వరకు సంబంధ బాంధవ్యాలు ఇరు దేశాల మధ్య బాగానే ఉన్నాయి. కానీ, ఎప్పుడైతే.. బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ల చిచ్చు ప్రారంభమైందో.. ఆ తర్వాత భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు మిగతా 2లో.. 2

## ఏమిటీ
# ఫెంటనిల్ ?

### చైనా డ్రగ్.. మెక్సికో రూట్.. ట్రంప్ ఆర్డర్



**వాషింగ్టన్ :** మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మెగా) అంటూ అధికారంలోకి వచ్చిన డొనాల్డ్ ట్రంప్ తన ఆర్థిక ఎజెండాలో అత్యంత కీలకమైన దిగుమతి సుంకాల గురించి తన కార్యాచరణ ఏమిటో స్పష్టం చేశారు. జనవరి 20న అధ్యక్షుడిగా తాను మరోసారి బాధ్యతలు స్వీకరిస్తూనే చేయబోయే పనేమిటో చెప్పేశారు. కొత్త అధ్యక్షుడిగా తన సంతకం.. చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల సరఫరా, వలసలకు వ్యతిరేకంగా చేయబోతున్నట్లు తేల్చిచెప్పారు. గురి దాని మీదే.. ఫెంటనిల్.. ఇప్పుడు అమెరికాలో అత్యంత డేంజరస్ డ్రగ్‌గా మిగతా 2లో.. 2

## ఐపీఎస్‌ల తీరుపై
# లోకేష్ అసంతృప్తి

### చంద్రబాబు ముందే.. ఫిర్యాదు..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి అధికారంలోకి రాక ముందు వైసీపీ పాలనలో ఐపీఎస్ ల తీరుపై పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసిన నారా లోకేష్.. ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వారిపై అసంతృప్తిగానే ఉన్నారు. ఇవాళ తనతో పాటు సీఎం చంద్రబాబు కూడా హాజరైన ఓ కీలక కార్యక్రమానికి ఐపీఎస్ అధికారులు రాకపోవడంపై ఆయన బాహాటంగానే అసంతృప్తి వెళ్ళగక్కారు.. అంతే కాదు దీనిపై సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. ఇవాళ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు మిగతా 2లో.. 2

## ఈవీఎంలు వద్దు..
# బ్యాలెట్ పేపర్లు ముద్దు!

### జగన్ కీలక వ్యాఖ్యలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 11 స్థానాలకు పరిమితం అయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో ఇప్పటికీ ఈవీఎంలను తప్పుబడుతున్న వైసీపీ నేతలు, కార్యకర్తలు పుష్కలంగా ఉన్నారనే సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఇప్పటికే జగన్.. నర్మగర్భ వ్యాఖ్యలు చేస్తుండటం గమనార్హం! గత ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయంలో ఈవీఎంల పాత్ర కూడా ఉందనేది ఆ పార్టీలో ఓ వర్గం బలంగా భావిస్తోంది. ఇటీవల మాజీ మంత్రి రోజా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు! ఈ మిగతా 2లో.. 2






## రాజ్యాంగాన్ని గౌరవించి
# లోబడి జీవించాలి

### వివేకానంద డిగ్రీ కళాశాలలో ఘనంగా
### 75వ భారత రాజ్యాంగ దినోత్సవం
### రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన

**కశింకోట, విశ్వంవాయిస్ న్యూస్:** విజయనగరం జిల్లా కశింకోటలో వివేకానంద డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బ్రైట్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఘనంగా నిర్వహించడం నిర్వహించింది. ఈ మిగతా 2లో.. 2

## 108 ఉచిత అత్యవసర సేవలు నిలిచిపోకుండా
# ప్రత్యామ్నాయ ఏర్పాట్లు




### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 26: వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సు అభ్యర్థించి రవాణా మరియు వైద్య సంరక్షణను అందించే 108 ఉచిత అత్యవసర సేవలు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం కలెక్టరేట్లో వైద్యాధికారులు 108 సమన్వయ అధికారులతో సమావేశం నిర్వహించి 108 మిగతా 2లో.. 2

# రాజ్యాంగ పరిరక్షణతోనే భావి తరాలకు భవిష్యత్తు



### శంఖవరంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో 75 వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నెల 26 వ తేదీన 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ఈ నవంబర్ నెల 26 నాటికి 75 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విధిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ రాజకీయ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ మిగతా 2లో.. 2



## రామ్మూర్తి నాయుడు సంస్మరణర్థం తిరుపతిలో
# స్వర్ణాంధ్ర అన్నదానం

### 300 మంది అవసరార్థులకు అన్నదానం
### తిరుపతిలో స్వర్ణాంధ్ర సేవలు విస్తరణకు కార్యాచరణ
### రామ్మూర్తి నాయుడు ఆశయ సాధనకు కృషి చేస్తాం
### స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు

**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే స్వర్ణాంధ్ర సేవా సంస్థ (రాజమండ్రి )వ్యవస్థాపక అధ్యక్షులు నారా రామమూర్తి నాయుడు జ్ఞాపకార్థం అన్నా ప్రసాద వితరణ చేసినట్లు స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు.తిరుపతి నగరంలోని ముత్యాల రెడ్డిపల్లి సెంటర్లో గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పటల్ ఆర్ఎంఓ డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి మరియు స్వర్ణాంధ్ర మిగతా 2లో.. 2

# ఎడిటర్ వాయిస్

## మంచు కురిసే వేళ !

రుతువులు కావ్యానికి కథావస్తువు. వివిధ రుతువుల్లో ప్రజాజీవితంలో సూక్ష్మమైన భేదాలు ఎలా వాటిల్లుతాయి, ఆచార వ్యవహారాలు ఎలా వుంటాయన్న విషయాలతో కూడి వుంటుంది. రుతువర్ణన అనగానే కాళిదాసు రుతుసంహారం వెంటనే స్ఫురిస్తుంది. కాళిదాసు, విశ్వనాథ 'రుతుసంహారం' పేరుతో ప్రకృతిని వర్ణిస్తే% శేషేంద్రశర్మ 'రుతుఘోష' మరో ప్రత్యేకతను సంతరించుకుంది. చలి మొదలయ్యే రుతువు హేమంతం. ఈ రుతువులో మంచు కురుస్తుంది. మార్గశిర, పుష్య మాసములు% అంటే, ఆంగ్ల నెలల ప్రకారం నవంబర్ నుండి జనవరి మధ్యలో వుండే కాలం. మాఘ, పాల్గుణ మాసములు శిశిర రుతువు. జనవరి నుంచి మార్చి మధ్యలో వచ్చే ఈ రుతువులో చలి అధికంగా వుంటుంది. వణికించే చలిని, కురిసే మంచును, కనువిందు చేసే ఉషోదయాన్ని నాటి కాళిదాసు నుంచి నేటి కవుల వరకు అక్షర రూపం ఇస్తూనే వున్నారు. కళాకారులు కేన్వాస్‌లపై రంగులు అద్దుతూనే వున్నారు. 'కప్పుకునేందుకు వెచ్చని దుస్తులు/ కాచుకొనేందుకు నిప్పుల కుంపటి/ శీతగాలి చొరబడని ఇంటిగదులు/ వేడెక్కించే జవరాండ్ర పయోధరాలు' అంటూ 'రుతుసంహారం'లో వర్ణిస్తే 'చలి పులివోలె దారుల పచారులు చేయుచు నుండ ఊరికా/ వల పెను మట్టి కింద నెలవంకయె దీపముగా పరున్న పే/ దల పసిపాప లెవ్వరికి తప్పు దలంచిరి కాలమే హలా/ హలమయి పోయి ఆ శిశువులాకలితో చలితో నశింపగన్' అంటూ రుతువుల సామాజిక ప్రభావాన్ని శేషేంద్రశర్మ వర్ణించారు తన 'ఋుతు ఘోష'లో. 'కమ్ముకొన్న దట్టమైన మంచు కారణంగా/ సూర్యుడు ఉదయించిన సంగతి/ పక్షుల కిలకిలరావాల ద్వారా మాత్రమే తెలుస్తోంది' అంటాడో కవి. ఆంధ్రా కాశ్మీర్‌గా కనువిందు చేసే చింతపల్లి, లంబసింగి ప్రాంతాలు దట్టమైన పొగమంచు పొరలచాటున కనిపించే అందమైన పర్వతాలు, లోయలు కాశ్మీర్‌ను తలపిస్తాయి. ఆహ్లాదకరంగా కనిపించే దట్టమైన పొగమంచు మాటున కనిపించని కాలుష్యం కాచుకొని వుంటున్నది. అటు కాలుష్యం% ఇటు పొగమంచుతో దేశంలోని చాలా నగరాలు ఢిల్లీ బాటలో పయనిస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. దేశంలోని మహానగరాల గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నిర్దిష్ట ప్రణాళికలు లేవు. పెరుగుతున్న చలి తీవ్రత, పొగమంచుకు వాయు కాలుష్యం తోడై మరింత ప్రమాదకరంగా మారుతున్నది. రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అధికంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో విలవిలలాడుతోంది. వాతావరణ కాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి యేటా 70 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని, ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.



వాయు కాలుష్యం నేరుగా వయస్సు పైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది. చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## శాంతి భద్రతల మాట!

అంబేద్కర్ చెప్పిన మాటల్ని గుర్తు చేశారు. "లా అండ్ ఆర్డర్ అనేది శరీర రాజకీయాలకు ఔషధం మరియు శరీర రాజకీయాలు అనారోగ్యం పాలైనప్పుడు, ఔషధం తప్పనిసరిగా ఇవ్వాల్సిందే" అంటూ పవన్ ఈ ట్వీట్ చేశారు. గతంలో రాష్ట్రంలో శాంతి భద్రతలపై పలు సంచలన వ్యాఖ్యలు చేయడంతో పాటు ట్వీట్లు కూడా పెట్టిన పవన్ కల్యాణ్ ఇప్పుడు ఈ ట్వీట్ ఎవరి గురించి పెట్టారన్న చర్చ జరుగుతోంది. శరీరానికి కూడా లా అండ్ ఆర్డర్ అవసరమే అంటూ అంబేద్కర్ చెప్పిన మాటను గుర్తు చేస్తూ పవన్ ఎవరిపై ఈ ట్వీట్ పెట్టి ఉంటారని జనం చర్చించుకుంటున్నారు. అయితే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శాంతి భద్రతల ఆవశ్యకతను అంబేద్కర్ మాటలతో పవన్ గుర్తుచేశారని ఆయన అభిమానులు చెప్పుకుంటున్నారు. అయితే కాసేపటికే ఆ ట్వీట్ ను ఆయన డిలీట్ చేశారు.

## మోడీకి పీఠముడి

సన్నగిల్లుతూ వచ్చాయి. ప్రధానం బంగ్లా ప్రధాని షేక్ హసీనా ఆ దేశాన్ని వీడి రాత్రికి రాత్రి భారత్‌కు రావడం.. ఇక్కడే ఆశ్రయం పొందడం తెలిసిందే. కానీ, ఈ వ్యవహారాన్ని బంగ్లాదేశ్ తీవ్రంగా పరిగణిస్తోంది. హసీనాపై తీవ్ర అభియోగాలు ఉన్నాయని, ఆమెను అరెస్టు చేయాల్సి ఉందని బంగ్లాదేశ్ ఇప్పటికే పలు మార్లు భారత్‌కు తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో హసీనాను తిరిగి బంగ్లాదేశ్‌కు పంపించాలని ఇది ఇరు దేశాల మధ్య స్నేహాన్ని మరింత ఇనుమడింపజేస్తుందని కూడా బంగ్లాదేశ్ చెబుతోంది. కానీ, షేక్ హసీనా తండ్రి ముజిబర్ రెహమాన్ కాలం నుంచి కూడా భారత్‌కు-బంగ్లాదేశ్‌కు మధ్య స్నేహ పూర్వక సంబంధా లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ హసీనాను అప్పగించేందుకు ఇష్టపడడం లేదు. ఈ కథ ఇలా ఉంటే.. ఇప్పుడు భారత్ కు చెందిన ఇస్కాన్ సంస్థ ఆధ్యాత్మిక వేత్త, చిన్మయ కృష్ణదాస్.. వ్యవహారం సంకటంగా మారింది. ఇస్కాన్ కార్యక్రమాల్లో భాగంగా ఆయన ఆరు మాసాల కిందటే బంగ్లా దేష్ కు వెళ్లారు. అక్కడే ఉంటూ.. ఇస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కానీ, గత నెలలో అనూహ్యంగా ఆయన ఢాకా విమానాశ్రయంలో అరెస్టయ్యారు. ఈ విషయాన్ని అత్యంత గోప్యంగా ఉంచిన బంగ్లాదేష్ ప్రభుత్వం.. కొన్ని రోజుల కిందట వెల్లడించింది. దీనికి కారణం.. చిన్మయ స్వామి ఢాకాలో నిర్వహించిన ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నది ప్రధాన అభియోగం, ఇదేసమయంలో ఆయన బంగ్లా జాతీయ జెండాపైనా విమర్శలు చేశారని అధికారు లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో చిన్మయను అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఇప్పుడు ఆయనను అక్కడ నుంచి విడుదల చేయాలంటే.. ఇక్కడ భారత్‌లో ఉన్న హసీనాను మోడీ సర్కారు బంగ్లాకు అప్పగించాల్సి ఉంటుంది. చిత్రం ఏంటంటే.. బంగ్లాలో అరెస్టయిన కృష్ణదాస్.. గుజరాత్‌కు చెందిన వ్యక్తి అని, హిందూ వ్యాప్తికోసం బంగ్లాదేశ్‌కు వెళ్లారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మోడీకి ఇప్పుడు పెద్ద చిక్కు వచ్చినట్టు అయింది. హసీనా కోసం కృష్ణదాస్ ను వదులుకుంటారా? లేక చిన్మయ కోసం హసీనాను అప్పగిస్తారా? అనేది చూడాలి.

## బంపర్ ఆఫర్

వారికి చంద్రబాబు సూచించారు. గతంలో ఎక్కువ గంటలు ఆఫీసుల్లో ఉండి పనిచేసే సంస్కృతి ఉండేదని చంద్రబాబు ఉద్యోగులకు గుర్తుచేశారు. ఇప్పుడు అమల్లోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఇప్పుడు ఉద్యోగులకు ఎక్కువ సమయం ఆఫీసుల్లోనే ఉండి పనిచేయాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. కాబట్టి సాయంత్రం 6 గంటల తర్వాత ఎవరూ ఆఫీసుల్లో ఉండొద్దనేది తన విధానంగా వివరించారు. రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగులతో పాటు ఏ శాఖలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు అయినా ఎక్కువ గంటలు కష్టపడాల్సిన పనిలేదన్నారు. అలాగే స్మార్ట్ వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని కూడా ఉద్యోగులకు సూచించారు. గతంలో ఉద్యోగుల వ్యతిరేకిగా పేరు తెచ్చుకుని అధికారం కోల్పోయిన చంద్రబాబు ఈసారి మాత్రం జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

టీడీపీ క్యాడర్‌లో జోష్ పెంచుతున్న చంద్రబాబు..!!

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశం పార్టీ కొత్త జోష్ నెలకొంది. ఈ దఫా అధికారంలోకి రావడమే కాకుండా అటు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమికి ప్రధాన ఇరుసుగా మారింది టీడీపీ. 16 లోక్‌సభ సభ్యులతో అత్యంత బలమైన పార్టీగా ఆవిర్భవించింది. ఈ స్థాయి ఘన విజయం సాధించడానికి ప్రధాన కారణం- టీడీపీకి ఉన్న కార్యకర్తలేననడంలో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు. బూత్ స్థాయి నుంచి పార్టీని, దుర్భేధ్యమైన క్యాడర్‌ను నిర్మించుకోగలిగింది. అనేక ప్రతికూల పరిస్థితులు, సంక్షోభ సమయాలను అవలీలగా అధిగమించడానికి ఈ క్యాడరే కీలకం. అందుకే కార్యకర్తల సంక్షేమం విషయంలో ఆ పార్టీ ఎలాంటి రాజీధోరణిని ప్రదర్శించట్లేదు. ప్రాథమిక సభ్యత్వం ఉంటే చాలు- ఆ కార్యకర్త కుటుంబాన్ని తనదిగా భావిస్తుంది. పెద్దన్నలా ఆదుకుంటుంది. టీడీపీలో రికార్డు స్థాయిలో కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, రోజురోజుకూ ముమ్మరమౌతోన్న చేరికలను దీనికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. పార్టీ స్థాపించిన 43 సంవత్సరాల్లో ఎప్పుడూ లేనివిధంగా అతితక్కువ సమయంలో 50 లక్షలకు పైగా సభ్యత్వ నమోదును పూర్తి చేసింది టీడీపీ. కిందటి నెల 26వ తేదీన ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమం 29 రోజుల్లో 50 లక్షలను దాటింది. 100 రూపాయల సభ్యత్వంతో తీసుకుంటే అయిదు లక్షల ప్రమాద బీమాను కల్పించడమే కాకుండా..పార్టీపరంగా ఇతర సంక్షేమ కార్యక్రమాలనూ అందజేస్తోంది పార్టీ అగ్రనాయకత్వం. అదే సమయంలో- టీడీపీలో చేరికలు జోరందుకుంటోన్నాయి. ప్రతిపక్ష హోదా కూడా లేని వైసీపీ నుంచి పెద్ద సంఖ్యలో సీనియర్ నేతలు, మాజీ ఎమ్మెల్యే- ఎంపీలు, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు పసుపు జెండా కిందికి చేరుతున్నారు. ఆ పార్టీకి జై కొడుతున్నారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఇప్పటివరకు ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు సహా పలువురు టీడీపీలో చేరారు. "ఏపీలో నేటినుంచి అక్కడ ఉచిత బస్సు సౌకర్యం" క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉండాలంటే కార్యకర్తలే పునాదులని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బలంగా నమ్ముతారు. అందుకే వాళ్ల సంక్షేమం కోసం ఎలాంటి కార్యక్రమాలనైనా అమలు చేయడానికి వెనుకాడరు.

## ఏమిటీ ఫెంటనిల్?

మారింది. రెండు మిల్లీ గ్రాముల డోస్ అయినా ప్రాణాంతకమేనని వైద్యులు చెబుతున్నారు. ఫెంటనిల్ కు అలవాటు పడి బానిసలైన వారు తప్పుడు చీటీలతో మెడికల్ స్టోర్ లలో కొనుగోలు చేస్తున్నారట. పైగా ఇతర మాదక ద్రవ్యాలతో కలిపి వాడుతున్నట్లు తెలుస్తోంది. ఇంతకూ ఫెంటనిల్ అంటే పైకి మాత్రం నొప్పి నివారిణి (పెయినే కిల్లర్). కానీ, కేంద్ర నాడీ వ్యవస్థపై పనిచేసే ఫెంటనిల్.. హెరాయిన్ కంటే 50 రెట్లు శక్తిమంతం అంటున్నారు వైద్య నిపుణులు. రెండేళ్ల కిందటే లక్ష ప్రాణాలు హరీ ఫెంటనిల్ అధిక డోస్ కారణంగా 2002లోనే అమెరికాలో 1,07,941 మంది చనిపోయినట్లు సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (సీడీసీ) పేర్కొంది. ఈ లెక్కన రోజుకు 295 మంది అన్నమాట. నిరుడు 1,10,640 మంది ఫెంటనిల్ ఓవర్ డోస్ తో చనిపోయారు. అంటే రోజుకు 300 మంది. అయితే, ఐదేళ్ల కిందటే అమెరికా అధికారులు ఫెంటనిల్ ను సామూహిక విధ్వంసక ఆయుధంగా గుర్తించాలని కోరారు. అప్పుడు ట్రంప్ అధికారంలో ఉన్నారు. కానీ, స్పందన కొరవడింది. మళ్లీ అధ్యక్షుడు కాబోతున్న నేపథ్యంలో ట్రంప్ జూలు విదుల్చుతున్నారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే జనవరి 20న తన మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ లలో ఒకటి.. మెక్సికో, కెనడా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 25శాతం సుంకం విధించే పత్రాలపై సంతకం చేస్తానన్నారు. డ్రాగన్ డ్రగ్.. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఫెంటనిల్ ను పెయిన్ కిల్లర్ గా గతంలో ఆస్పత్రుల్లోనే వాడేవారు. ఇప్పుడు ఎక్కడపడితే అక్కడ వాడుతున్నారు. ఫెంటనిల్ చైనాలో చాలా చౌకగా తయారై వివిధ మార్గాల్లో అమెరికాకు చేరుతోంది. ముఖ్యంగా మెక్సికో డ్రగ్ గ్యాంగ్ ల చేతిలో పడడంతో పరిస్థితి తీవ్రంగా మారింది. ఫెంటనిల్ తయారీపై గతంలో తాను చైనాకు సూచించినా ఉపయోగం లేకపోయిందని.. దాని ఉత్పత్తి ఆపేవరకు ఆ దేశం నుంచి వచ్చే ఉత్పత్తులపై అదనంగా 10 శాతం టారిఫ్ విధిస్తామని ట్రంప్ తాజాగా తెలిపారు. చైనా వస్తువులపై సైతం 10 శాతం సుంకం విధించాలని నిర్ణయించామన్నారు. సరిహద్దు దేశాలైన మెక్సికో, కెనడా నుంచి ఫెంటనిల్ వస్తున్నా.. దాని మూలం చైనాలో ఉంది కాబట్టి మూడు దేశాలపైనా సుంకం విధిస్తానని ట్రంప్ చెప్పారు. ఫెంటనిల్ డీలర్లపై గరిష్ఠంగా మరణ శిక్ష విధిస్తామని చైనా గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించిన వైనాన్ని కూడా ట్రంప ప్రస్తావించారు.

## లోకేష్ అసంతృప్తి

మంత్రి నారా లోకేష్ తో పాటు పలువురు ఐఏఎస్ అధికారులు పాల్గొన్నారు. అయితే ఐపీఎస్ లు మాత్రం ఎందుకనో ఈ కార్యక్రమానిక హాజరు కాలేదు. దీనిపై మంత్రి నారా లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి అధికారిక కార్యక్రమానికి రాని ఐపీఎస్ లకు లోకేష్ చురకలు అంటించారు. ఈ కార్యక్రమానికి ఐఏఎస్ లు మాత్రమే వచ్చారని.. ఐపీఎస్ లు రాలేదని సీఎం కు చెప్పానని లోకేష్ తెలిపారు. " సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డ్..క్యాడర్‌లో జోష్ నింపిన మంత్రి లోకేశ్" తాను పాదయాత్ర చేసేటప్పుడు అధికారులు రాజ్యాంగ నిబంధనలను పాటించలేదని, తనతో పాటు అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబును ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని నారా లోకేష్ గుర్తు చేసుకున్నారు. దాని ఫలితంగా గత ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని లోకేష్ తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని లోకేష్ తెలిపారు. తద్వారా ప్రభుత్వం మారినా అధికారులు తీరు మార్చుకోకపోవడం సరికాదని ఆయన అక్షింతలు వేశారు.

## బ్యాలెట్ పేపర్లు ముద్దు!

నేపథ్యంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈవీఎంలపై అనుమానాలు, బ్యాలెట్ పేపర్ల ఆవశ్యకతపై ఎక్స్ వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవును... ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదలైనప్పటి నుంచీ ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు స్పందిస్తున్న జగన్.. ఇటీవల హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పుడు కూడా ఇదే రకమైన అభిప్రాయంతో ట్వీట్ చేశారు! ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి ఈ విషయాని ప్రస్థావించారు. భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందులో భాగంగా... ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యానికి ములస్తంభం అని.. దేశ వ్యాప్తంగా ఈవీఎంల పనితీరుపై దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొందని.. వాటి పనితీరుపై అనేక అనుమానాలున్నాయని అన్నారు! ప్రపంచ వ్యాప్తంగా మెజారిటీ దేశాల్లో బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు జరుగుతున్నాయని.. ఈ నేపథ్యంలో మన దేశంలో కూడా అదే పద్ధతిలో ఎన్నికలకు ఎందుకు వెళ్లకూడదని మనల్ని మనం ప్రశ్నించుకోవాలని జగన్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ప్రబలంగా ఉండటమే కాదు.. అభివృద్ధి చెందేలా ఉండాలని ఆయన తెలిపారు. దేశంలో అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కు అయిన వాక్ స్వాతంత్ర్యాన్ని అణిచివేయడానికి దూకుడుగా ప్రయత్నించడం.. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించిన పవిత్రమైన రోజున.. మనల్ని ఏకీకృత, సమాన భారతదేశం వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకులకు నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. దీంతో.. మరోసారి ఈవీఎంలపై అనుమానాలు, బ్యాలెట్ పేపర్ల ఆవశ్యకతపై జగన్ చర్చ లేవనెత్తినట్లయ్యిందని అంటున్నారు. అయితే... పోటీ చేసిన దాదాపు చాలా చోట్ల ప్రత్యర్థులకు ప్రతిపక్ష హోదాకు అవకాశం లేకుండా.. వార్ వన్ సైడ్ అన్నట్లుగా దూసుకుపోతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం అందుకు అంగీకరించడం లేదని అంటున్నారు!

## ఆర్జీవీ 'దౌడ్' తప్పదా?

చర్చ జరిగింది. అప్పటికే ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన ఆర్జీవీ.. పోలీసులకు చిక్కలేదు! ఓ పక్క ఫోన్ స్విచ్చాఫ్, మరో పక్క ఆయన ఆచూకీ తెలియని పరిస్థితి. దీంతో... ఏపీ పోలీసులు అటు తమిళనాడు, ఇటు తెలంగాణ పోలీసుల సహాయ సహకారాలు తీసుకుని మరీ ఆర్జీవీ కోసం వెతుకులాట ప్రారంభించారని అంటున్నారు. దీంతో... ఆర్జీవీకి జైలా - బెయిలా అనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. హైకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... ఆర్జీవీ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను ఏపీ ఉన్నత న్యాయస్థానం రేపటికి వాయిదా వేసింది. దీంతో.. ఈ నెల 27న ఆర్జీవీ పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరగనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో రేపు ఈ పిటిషన్ పై విచారణ వ్యవహారంపై క్లారిటీ వచ్చే వరకూ ఆర్జీవీ దౌడ్ తప్పదా అనే చర్చ తెరపైకి వచ్చింది. మరోపక్క ఈ లోపు పోలీసులకు దొరికితే మాత్రం వెంటనే అరెస్ట్ తప్పదని అంటున్నారు. మరి... బుధవారం నాడైనా ఆర్జీవీకి జైలా - బెయిలా అనే విషయంపై క్లారిటీ వస్తుందా లేదా అనేది వేచి చూడాలి! మరోపక్క ఫోన్ స్విచ్చాఫ్ చేసుకున్న ఆర్జీవీ ఆచూకీ కోసం ఏపీ పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారని అంటున్నారు. ఇటు శంషాబాద్ ఎయిర్ పోర్ట్, అటు కోయంబత్తూర్ ఎయిర్ పోర్ట్ ల వద్దా గాలిస్తున్నారని అంటున్నారు! మరి.. ఆరీవీ ఎపిసోడ్ క్లైమాక్స్ ఎలా ఉంటుందనేది ఆసక్తిగా మారింది!

## స్వర్ణాంధ్ర అన్నదానం

సేవా సంస్థల సౌజన్యంతో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు స్వర్ణాంధ్ర వ్యవస్థాపకులు పడాల రామిరెడ్డి నారా రామ్మూర్తి నాయుడు మిత్ర బృందం సభ్యులు పాల్గొని సేవలందించారు.ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర సేవా సంస్థ ముఖ్య నిర్వాహకులు లయన్ గుబ్బల.రాంబాబు మాట్లాడుతూ నారా రామ్మూర్తి నాయుడు మానవత్వం ఉన్న మంచి మనిషిగానే కాకుండా గొప్ప స్నేహపాత్రుడని ఆయన ప్రారంభించిన స్వర్ణాంధ్ర సేవా సంస్థ 27 సంవత్సరాలుగా రాజమండ్రి కేంద్రంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంద న్నారు.రామ్మూర్తి నాయుడు ఆలోచన మేరకు త్వరలోనే స్వర్ణాంధ్ర సేవా సంస్థను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంతో పాటు తిరుపతి కేంద్రంగా సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు స్వర్ణాంధ్ర వ్యవస్థాపకులు పడాల రామిరెడ్డి తెలిపారు.స్థానికంగా ఉన్న రామ్మూర్తి నాయుడు మిత్ర బృందంతో త్వరలోనే ఒక కమిటీని వేసి సమస్త ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నా మనీ రాంబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రామ్మూర్తి నాయుడు మిత్ర బృందంతో కలిసి త్వరలోనే ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించి స్వర్ణాంధ్ర సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి చర్చిస్తామని తదుపరి కార్యాచరణ సమావేశం ద్వారా తెలియజేస్తామని రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధాకర్,రాయవరపు రామారెడ్డి, పి.హరి ప్రసాద్,బాల, వెంకట ముని తదితరులు పాల్గొన్నారు.

## లోబడి జీవించాలి

కార్యక్రమంలో భాగంగా సంస్థ కార్యదర్శి తాతపూడి జైశ్రీ అధ్యక్షులు కాళ్ళ శివశంకర్,కాలేజీ ప్రిన్సిపల్ సంజీవరావు,సంస్థ ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ సంజీవరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యాంగానికి లోబడి జీవించాలని పేర్కొన్నారు. తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ రాజ్యాంగం లక్షణాలు, హక్కులు విధులు ఆదేశ సూత్రాలకు సంబంధించిన విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రజాస్వామ్యం సక్రమంగా అమలు జరగడానికి నేటి యువతీ యువకులు కృషి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎస్ సుధారాణి, కళాశాల లెక్చలర్ సత్యసుధ, స్థానిక ప్రజలు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

అత్యవసర వైద్య సేవలకు సంబంధించి అరవిందో సంస్థ వాహన డ్రైవర్లు ఆ సంస్థతో ధర్నాకు దిగిన మూలంగా అత్యవసర వైద్య సేవలు నిలిచిపోకుండా తాత్కాలిక ప్రాతిపదికన ప్రత్యామ్నాయంగా నాలుగు చక్రాల లైట్ మోటార్ వాహన లైసెన్స్ కలిగిన వారిని జిల్లా రవాణా అధికారి సమన్వయంతో నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. 12 గంటలకు ఒక షిఫ్ట్ మరో 12 గంటలు ఇంకో షిఫ్టులో వాహన చోధకులను నియమించాలని ఆదేశించారు. వీరికి కనీస వేతనం షిఫ్ట్ ల వారీగా అందించడం జరుగుతుందన్నారు. జాతీయ గ్రామీణ హెల్త్ మిషన్ నిధులతో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ వాహనాలలో పనిచేసే మిడ్ లెవెల్ హెల్త్ వర్కర్లు 432 మందికి అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ వైద్య సేవలపై టెక్నీషియన్ల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని డిఎంహెచ్ఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఐదు అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ 108 అత్యవసర వైద్య సేవల వాహనాలు ఉండగా మిగిలినవి 39 బేసిక్ సపోర్ట్ వాహనాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 108 అత్యవసర వైద్య సేవల జిల్లా కోఆర్డినేటర్ అజయ్, జిల్లా వైద్యశాల సమన్వయ అధికారి కార్తీక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, జిల్లా రవాణా శాఖ అధికారి డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భావి తరాలకు భవిష్యత్తు

ఉత్తర్వు జారీ చేశారు. దీంతో శంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.ఎస్.శర్మ ఆధ్వర్యంలోను, కత్తిపూడి పంచాయతీ కార్యాలయంలో గ్రేడ్ 1 కార్యదర్శి యాళ్ళ భోళాశంకరుడు ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత భీమారావ్ రామ్ జీ అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే శంఖవరం అంబేద్కర్ నగర్లోని ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి పూల దండలను వేసి ఘన నివాళు లు అర్పించారు. జై భీమ్... లాంగ్ లివ్ అంబేద్కర్... భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ పలు నినాదాలు చేసారు. అనంతరం దళిత ప్రజా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గునపర్తి అపురూప్ మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాయని, దేశంలో ఇంకా కొందరికి భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవంపై నేటికీ సరైన అవగాహన లేకపోవడం చాలా బాధాకరమని, రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవడం, అధికరణాలు, ఉప అధికరాణాలపై మంచి పట్టు సాధించిన ప్రతీ పౌరునికీ జీవన విధాన మార్గదర్శకం లభిస్తుందని పేర్కొన్నారు. దళిత ప్రజా సమితి కాకినాడ జిల్లా అధ్యక్షులు బత్తిన తాతాజీ మాట్లాడుతూ... యువతతోనే రాజ్యాంగ పరిరక్షణ సుసాధ్యం ఔతుందని, భావి తరాలకు మంచి భవిష్యత్తు ఏర్పడు తుందని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు. మాజీ ఉపసర్పంచ్ గుద్దాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, యువత అంతా ఐక్యత కలిగి ఉండాలని, రాజ్యాంగాన్ని చదువుతూ ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. అనంతరం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురికి స్వీట్లు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు. పలువురు పాల్గొన్నారు.




### కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా
## మహా అన్నదానం- మహా పడిపూజ

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం కేంద్రం లో గండి పోచమ్మ రేవు వద్ద ఉన్న దుర్గామాత అమ్మవారి గుడి వద్ద మధ్యాహ్నం,మహాఅన్న దాన కార్యక్రమం, సాయంత్రం మహా పడిపూజ జరిగినది, ఆలయ నిర్వహకులు రాంబాబు గారి ఆధ్వర్యంలో, గ్రామస్తుల సహాయ సహకారాలతో ఈ దైవ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగినది. మధ్యాహ్నం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గామాత వారి అన్నప్రసాదాన్ని స్వీకరించినారు. సాయంత్రం జరిగిన మహా పడిపూజ లో శ్రీ విజయ దుర్గ మాత ఆలయ భజన బృందం చే భజన కార్యక్రమం జరి గినది. పడిపూజ అనంతరం, స్వాములకు, భవానీలకు, గ్రామ స్తులకు, అల్పాహారం(వడి) ఏర్పాటు చేయడం జరిగినది. ఈ పూజ కార్యక్రమంలో భవానీలు,అయ్యప్ప స్వామి దీక్ష భక్తులు, మహిళా భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత

### రూరల్ కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ)



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తూ మూడు పార్టీల నాయకులకు నామినేటెడ్ పదవుల్లో వెల్లడించింది. కాకినాడ రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ ( బాబీ) ఆధ్వర్యంలో తిరుమల ఫంక్షన్ హాల్ నందు నామినేటెడ్ పదవులు కేటాయించిన శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మాట్టా ప్రకాష్ గౌడ్, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తులా అప్పారావు లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) మాట్లాడుతూ టిడిపి పార్టీలో కష్ట పడిన వర్కి తగిన ప్రతిఫలం లభిస్తుందని, పార్టీ అధికారంలో కి వచ్చిన తర్వాత నాయకులను నామినేటెడ్ పోస్టుల ద్వారా వారికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రం లో మూడు పార్టీల కలయిక తో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మూడు పార్టీల నాయకులను దృష్టిలో ఉంచుకుని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నామినేటెడ్ పదవులు ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మండలం అధ్యక్షుడు రాందేవు సీతయ్య దొర, కరప మండలం మాజీ ఎంపీపీ గుల్లపల్లి శ్రీనివాస్, కముజు నెహ్రూ, కాకర్లపల్లి చలపతి,ఏటుకూరి నాగమణి, ముమ్మిడి పుష్పలత,కంచుమర్తి లావణ్య, లావరాజు, మార్కండేయులు, దొరబాబు, బిజెపి నాయకులు చత్రపతి శివాజీ,కృష్ణ, తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### షెటిల్ కోర్టును ప్రారంభించిన
## ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో అంబేద్కర్ వెల్ఫేర్ ఎస్ సీ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షెటిల్ కోర్టును స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయలక్ష్మి భాస్కరరావు,ధరణాల రామకృష్ణ,మిద్దె ఆదినారాయణ,బీర ఇస్సాక్, దేవపాటి వెంకటేశ్వరరావు, గుబ్బల మూర్తి,నల్ల శ్రీను,అంబటి సత్యనారాయణ, స్టీఫెన్ బాబు, జెక్కల అరుణ్ కుమార్,మోర్త మహాలక్ష్మి,మాకే నరసింహామూర్తి, బీర జగపతి పాల్గొన్నారు.



# సామాన్యుల రక్షణ భారత రాజ్యాంగం

## 75 ఏళ్ళ రాజ్యాంగ దినోత్సవంలో వక్తలు




**కాకినాడ,సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** 75 ఏళ్ళ భారతదేశ రాజ్యాంగం సామాన్యులకు రక్షణ గోడగా తోడు నీడగా నిలిచిందని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె బాబ్జి అన్నారు. సామాజిక న్యాయ సాధన సమితి, యునైటెడ్ ఎస్సీ ఎస్టీ ఫోరం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ 75వ వసంతోత్సవం మంగళవారం నాడు కాకినాడ ఇంద్ర పాలెం అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద ఘనంగా జరిగింది. అంబేద్కర్ వాదులు, దళిత సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు, డాక్టర్లు పాల్గొని రాజ్యాంగం విశిష్టత, రాజ్యాంగం రచనలో అంబేద్కర్ కృషి, ప్రస్తుతం రాజ్యాంగం అమలు తీరు వంటి అంశాలపై మాట్లాడారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె బాబ్జి, సామాజిక న్యాయ సాధన సమితి అధ్యక్షురాలు డాక్టర్ భానుమతి మాట్లాడుతూ భారతదేశం లోని అన్ని వర్గాల ప్రజల ప్రయోజ నాలను కాపాడేది రాజ్యాంగమేనని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఆ రాజ్యాంగమే ఈరోజు దేశానికి సరణ్యంగా మారిందని కొనియాడారు. దళిత సంఘ నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మోకా పవన్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నీడలో దేశం స్వేచ్ఛ స్వాతంత్రంగా మొనగలుగుతుందని ప్రస్తుతం రాజ్యాంగాన్ని సవరించాలని కాంక్షతో పాలకులు ముందుకు సాగుతున్నారు అన్నారు దీనిని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించి పాలకుల ప్రయత్నాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తుమ్మల నూకరాజు, కే శ్రీనివాస్, భయ్యా కుమార్, టి పృథ్వీరాజ్, మెర్త రాజశేఖర్, కృష్ణమూర్తి, పిట్టా వరప్రసాద్, బచ్చుల కామేశ్వరరావు, పలివెల వీరబాబు, ఏనుగుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు సైబర్ నేరగాళ్లు పట్ల జాగ్రత్తగా ఉండండి

### జిల్లా ఎస్. పి. బి కృష్ణారావు





**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం. మంగళవారం. 26.11.2024 సాయంత్రం 5:00 గంటల నుండి డాక్టర్. బి .అర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి..కృష్ణారావు, ఐ . పి.ఎస్. అమలాపురం, ఎ . బి.సి.డి.ఫంక్షన్ కాన్ఫరెన్స్ హాల్ నందు స్టేట్ బ్యాంకు సిబ్బంది మరియు కస్టమర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్య అతిధిగా హాజరుఅయ్యారు. ఈ సమావేశం నందు జిల్లా ఎస్ . పి.కృష్ణారావు సైబర్ క్రైమ్స్ ను నిరోదించుటకు తీసుకో వలసిన చర్యలు, సైబర్ నేరస్థుల నుండి ప్రజలకు బ్యాంకుల ద్వారా రక్షణ కల్పించడములో తీసుకోవలసిన చర్యలపై గూర్చి వివరించారు. సేవింగ్స్ ఖాతా నుండి మరొక రాష్ట్రంలోని కరంట్ అకౌంట్ కు పెద్ద మొత్తం ట్రాన్సఫర్ చేయడానికి ఎవరైనా ప్రయత్నం చేస్తున్న యెడల, వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులు సదరు ఖాతాదారులను అంత పెద్దమొత్తం లో ఎందుకు ట్రాన్స్ఫర్ చేస్తున్నారు అని అడిగి నిర్ధారించుకోని ట్రాన్స్ఫర్ చేయవాలిసిందిగా సూచించినారు. అన్ని బ్యాంకు బ్రాంచిల వద్ద సైబర్ నేరాల గురించి తెలియజేసే గోడ పత్రికలు నోటీసు బోర్డులో ఉంచాలి అని సూచించారు. ఖాతా దారుల నగదు అన్లైన్ లేదా సైబర్ క్రైమ్స్ ద్వారా పోకుండా చూడవలసిన బాధ్యత బాంకులపై ఉన్నదని, బ్యాంకు అధికారులు తెలియచేసారు. డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేనేలేదని వీటిపై ఏదైనా అనుమానం కలిగితే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చెయ్యాలని అన్నారు. అనంతరం స్టేట్ బ్యాంకు రిజినల్ మేనేజర్ ఎమ్ వివి కృష్ణ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు ఎవరైనా ఫోన్ చేసినప్పుడు తమవ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని, తమ బ్యాంకు ఖాతాదారులకు ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం ద్వారా సైబర్ నేరాలను తగ్గిస్తామని తెలిపారు. తమ బ్యాంకు ఖాతాదారులకు రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి జిల్లా స్టేట్ బ్యాంకు మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది మరియు కస్టమర్స్ తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా
# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహ ప్రతిష్ట

### ప్రముఖుల ప్రత్యేక పూజలు,సత్కారాలు



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో కోనేరు వద్ద తోట సత్యానా రాయణకుమారి దంపతుల కుమారులు తోట శ్రీనుసురేఖ, తోట పాండవులు లక్ష్మీపార్వతి దంపతులు సుమారు 11 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహప్రతిష్ట వేద పండితుల ఆధ్వర్యంలో అశేష భక్తుల శివనామస్మ రణలతో అంగరంగ వైభవంగా ప్రతి ష్టించారు. మంగళవారం నరసాపు రంలో సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కులమతాలకు అతీతంగా ఊరి ఆడపడుచులతో పాటు మండలం నలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున విచ్చేసి స్వామివారి ప్రతిష్ట కనులారా తిలకించి భక్తి పారవశంతో పుల కించిపోయారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించి, తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. మండలం నలు మూలల నుండి భక్తులు పెద్దఎత్తున విచ్చేసి భారీ అన్న సమా రాధనలో పాల్గొన్నారు. రాజానగరం



శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, వైఎస్ ఆర్సిపి యువ నాయకులు జక్కంపూడి గణేష్ తదితరులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖులకు సుబ్రహ్మ ణ్యేశ్వర ఆలయకమిటీ సభ్యులు పూల మాలలు వేసి సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పరిషత్ హై స్కూల్‌లో
# 75వ రాజ్యాంగ దినోత్సవం



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** 75 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం భారత రాజ్యాంగ 75 దినోత్సవం వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు ప్రధానోపాధ్యాయులు విప్పర్తి శాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పూలమాలను వేసి ఆవిష్కరించారు. . తదుపరి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చిత్రపటాలకు పుష్పాలంకరణ చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో ఏర్పాటు చేయబడిన ఎగ్జిబిషన్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాల విద్యార్థుల విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు అయినదని ఈ భారత రాజ్యాంగ దినోత్సవాలను హమారా సంవిధాన్, హమారా స్వాభిమాన్ నినాదంతో దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారని తెలియజేశారు. భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగ గొప్పతనమే అని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు గరగ సీత దేవి,గుత్తి రాజశేఖర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు




**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా ఉన్న మన భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వం,ప్రజల హక్కుల పరిరక్షణ,, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగం పూర్తి పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన పవిత్ర గ్రంథంగా రాజ్యాంగాన్ని గౌర వించాలని అన్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీ యులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఈ సంద ర్భంగా సత్యానందరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయ లక్ష్మి భాస్కరరావు,ధరణాల రామకృష్ణ, బీర ఇస్సాక్,కడియం చిన్న మరియు తదితరులు పాల్గొన్నారు.





### అమలాపురం కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు

## నూతన డైరెక్టర్‌గా యాళ్ళ దొరబాబు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు నూతన డైరెక్టర్‌గా ఎన్నుకోబడిన బీజేపీ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబుకి హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలియజేసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకటసుబ్బారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్ అరిగెల తేజ వెంకటేష్ బండి శ్రీనివాస్ జగతా శాంతి గనిశెట్టి వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు



### అమలాపురంలో పార్కులంటే

## భయపడుతున్న చిన్నారులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్నం 26వ వార్డు పరిధిలో మంచినీటి చెరువుగట్టు ప్రాంతంలో చంద్రబాబు ఉద్యానవనం పేరిట లక్షల రూపాయల ఖర్చుపెట్టి పార్క్‌ను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. అయితే పార్కులో పిల్లలు ఆడుకునేందుకు వేసిన బొమ్మలు సైత విరిగిపోయినా పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. పట్టించుకోని పాలక సభ్యులు.అధికారులు విరిగిన బొమ్మల వద్ద ఆడుకుంటున్న చిన్నారులకు గాయాలు కావటం పార్కు సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కు దుస్థితపై పాలక ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులతో సహా అధికారులు దృష్టి సారించాలని పార్కు సందర్శకులు కోరుచున్నారు.



## మున్సిపల్ మార్కెట్లో ఆకస్మిక తనిఖీలు

### మార్కెట్ ఆక్రమణలపై కమిషనర్ ఆగ్రహం





**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట మున్సిపల్ పరిధిలోని కమీషనర్ టీవీ రంగారావు మంగళవారం పర్యటించారు. మెయిన్ రోడ్డు, సర్దార్ వేగుళ్ళ వీర్రాజు మున్సిపల్ మార్కెట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మార్కెట్ షాపులు వాటి యజమానులు వారికి కేటాయించిన స్థలంలో కాకుండా రోడ్డుపై పెట్టడం వల్ల ఆక్రమణలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. షాపులు యజమానులకు ఆక్రమణలకు గురికాకుండా షాపులు ఏర్పాటు చేసుకోవాలని హెచ్చరించారు.ఆక్రమణ వల్ల కొనుగోలుదారులకు ప్రజలకు నడవడానికి విలులేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు. ఆక్రమణలు తొలగించకపోతే భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. మార్కెట్ కి వెళ్లే ఎంట్రన్స్ మెయిన్ రోడ్డు వద్ద ఉన్న స్వీటు హాట్ స్టాల్స్ షాపును పరిశీలించి అక్కడ పరిసరాలు వంట పాత్రలు అపరిశుభ్రంగా ఉన్నాయని గమనించి స్వీట్‌స్టాల్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పట్టణంలో అన్ని హెూటళ్ళు, స్వీట్ షాప్‌లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లు, తినుబండారాలు అమ్మే ప్రతి షాప్ లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తయారీ కారానాలు పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నారు. ఆయా తయారీ కేంద్రాల వద్ద గోడలు మొత్తం వైట్ వాష్ చేయించుకోవాలని కోరారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ రంగారావుతో పాటు సానిటరీ ఇన్ స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, వార్డు శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది

### భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి - ప్రతి ఇంట్లో రాజ్యాంగ పీఠిక ఉండాలి - నేటి యువతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి కావాలి - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వంటిదని, రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని,ప్రతి ఇంట్లో రాజ్యాంగాన్ని ఉంచుకుని మన చట్టాలు, హక్కులు పట్ల అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం లోని బ్యాంక్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి సుభాష్ పూలమాలలు వేసి, నివాళులు, జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ఉండి మన దేశానికి రాజ్యాంగాన్ని అందించారన్నారు. రాజ్యాంగం అంటే కేవలం రాత ప్రతి కాదని,ఒక జాతి జీవన విధానమని దేశమంతటికి నిరంతర చైతన్య స్ఫూర్తి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన సందర్భాన్ని గుర్తు చేశారు. నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు,జనం కోసం జీవిస్తే,జనం హృదయాల్లో నిలిచిపోతావు అని నినదించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయుడని కొనియాడారు. ప్రపంచ దేశాలన్నీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞానాన్ని,మేధస్సును గుర్తించాయన్నారు. అంటారనితనం నిర్మూలన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడిగా అభివర్ణించారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ సృష్టికర్తను స్మరించు కోవడం ఆనందకరమన్నారు. ఆశయాలు ఆచరణలో పెడితే,మనిషి మహానీయుడు అవుతాడు అనే డాక్టర్ అంబేద్కర్ మాటలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలని కోరారు. భారతదేశ అతి పెద్ద రాజ్యాంగాన్ని డాక్టర్ అంబేద్కర్ 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు శ్రమించి రాశారని, దేశం, ప్రజల పట్ల ఆయనకున్న బాధ్యత గొప్పది అన్నారు.


ప్రపంచ దేశాల్లోనే అతిపెద్ద రెండో రాజ్యాంగంగా మన దేశానికి గుర్తింపు వచ్చిందన్నారు. ఐక్యరాజ్యసమితి సైతం అంబేద్కర్ ను అపర మేధావిగా గుర్తించి ఆయన పుట్టిన రోజు ఏప్రిల్ 14న నాలెడ్జ్ డేగా ప్రకటించి,జరుపు కోవటం భారత దేశానికి గర్వకారణం అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా శ్రమించి, తన జీవితం వెనుకబడిన వర్గాల ఉన్నతి కోసం ధారబోసారన్నారు. బోధించు,సమీకరించు, పోరాడు అనే నినాదంతో సమాజంలో వెనుకబడిన వర్గాలకు భరోసా ఇచ్చారన్నారు. రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి సామాజిక,ఆర్థిక, ప్రజాస్వామిక ప్రాథమిక హక్కులు కల్పించారని మంత్రి సుభాష్ అన్నారు. డాక్టర్ అంబేద్కర్ జ్ఞానం అద్భుతం,అనితర సాధ్యమని,రాజ్యాంగ నిర్మాణంలో భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదం ఇచ్చారని ప్రశంసించారు. ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్రాలను కాపాడటంలో రాజ్యాంగ పీఠిక ప్రధాన భూమిక పోషిస్తుందని,సమ సమాజ స్థాపనకు కృషి చేసిన డాక్టర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానీయుడుగా అభివర్ణించారు.స్వేచ్ఛ సమానత్వం,జీవించే హక్కు కోసం నిరంతర కృషి చేశారని మంత్రి సుభాష్ అన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని మంత్రి సుభాష్ కోరారు. బాల్యం నుంచే ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొని విద్య అనే ఆయుధంతో కోట్లాది ప్రజల జీవితంలో అంధకారాన్ని తొలగించారన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు, ఓటు హక్కు,కార్మిక చట్టాలు,కార్మికుల హక్కులు ప్రజల కోసం పొందుపరిచారన్నారు.

అట్టడుగు స్థాయి నుంచి అందరివాడుగా ఎదిగారని, ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగం ద్వారా పునాది వేశారన్నారు.భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని, చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసిన మహా మేధావిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఆయన మన మధ్య లేకున్నా,భారత రాజ్యాంగం రూపంలో మన మధ్య ఉన్నారని గుర్తు చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు,సమానత్వం కోసం,సమ సమాజ స్థాపన కోసం మనమంతా కృషి చేద్దాం,ఆయన అడుగుజాడల్లో నడుద్దాం,నవ సమాజాన్ని నిర్మిద్దాం అంటూ మంత్రి సుభాష్ నినదించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,పలువులు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు.. టీచర్లు

## మెగా సమావేశాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రానున్న డిసెంబర్ 7వ తేదీ శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న తల్లిదండ్రులు టీచర్ల మెగా సమావేశాలను విజయవంతం చేయా లని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు విద్యాశాఖ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తల్లిదండ్రులు టీచర్ల పాఠశాలలవారీగా నిర్వహించనున్న మెగా సమావేశాల నిర్వహణ విధి విధానాలు గూర్చి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మెగా సమావేశాల నిర్వహణకు మండల స్థాయిలో బృందాలను ముందస్తు ఏర్పాట్ల నిమిత్తం నియమించాలని ఆదేశించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తల్లి దండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి డిసెంబర్ 7న బాపట్ల జిల్లా నుంచి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కన్వర్జెన్సీ కోసం పాఠశాల నిర్వహణ కమిటీలు సమన్వయంతో ఈ యొక్క సమావేశాలను ఫలవంతం చేస్తూ పాఠశాలలో విద్యావ్యవస్థలు బలోపేతానికి పటిష్టమైన చర్యలు గైకొనాల న్నారు. పూర్వపు ప్రధానోపాధ్యాయులు గ్రామం లో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలు దాతలు, గ్రామ పెద్దలు, విద్యావంతుల సహకారంతో పాఠశాల విద్యను బలోపేతం చేసే దిశగా నైతిక విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యాబోధనకై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశాలు అనంతరం తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్ర మాల నిర్వహణకు ప్రభుత్వం గ్రాంటును విడుదల చేయనున్న దన్నారు. ప్రతి నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఐదు పాఠశాలలను తీసుకుని హెల్త్ క్యాంపులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వ యంతో నిర్వహించి నిర్దేశిత పారామీటర్లలో రక్త గ్రూపు ఎత్తు బరువు తదితర అంశాలలో వైద్య పరీక్షలు నిర్వహించి హెవీ స్టిక్ హెల్త్ కార్డులను జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావే శాలను కేవలం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కన్వెర్జెన్సీతో నిర్వహించాలని రాజకీయ సమావేశంలా నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, సర్వ శిక్ష అభియాన్ సెక్టోరియల్ అధికారులు, విద్యా సంక్షేమ మౌలిక వసతుల కార్పొరేషన్ డి ఈ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరిపించిన

## బి.జె.పి. జిల్లా అధ్యక్షులు యాళ్ళ దొరబాబు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరిపిన జిల్లా బిజెపి అధ్యక్షులు యళ్ళ దొరబాబు నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి జిల్లా కార్యాలయంలో కాన్స్టిట్యూషన్ దేను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని లిఖించటానికి అహర్నిశలు కృషిచేసి అత్యద్భుతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు ముసాయిదా కమిటీ సభ్యుల కృషిని గౌరవపూర్వకంగా సభ్యులందరినీ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం అడపాల సత్యనారాయణ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు గని శెట్టి వెంకటేశ్వరరావు యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జగతా శాంతి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు రవీంద్ర బిజెపి సీనియర్ నాయకులు దాట్ల వెంకట సుబ్బరాజు వాణిజ్య విభాగం జిల్లా కన్వీనర్ కంకటాల నాని జిల్లా కార్యవర్గ సభ్యులు మద్యం శెట్టి శ్రీనివాస్ అరిగెల తేజ వెంకటేష్ బండి శ్రీనివాస్ సుంకర సాయి దేగల వెంకటరమణ మోకా ఆదిలక్ష్మి రామచంద్రపురం టౌన్ అధ్యక్షులు పీకే రాఘవేంద్రరావు అవసరాల వెంకటరమణమూర్తి గాంధీ కంటే పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతంగా కోనసీమ

### కొత్తపేట నియోజకవర్గంతో పాటు కోనసీమ ప్రాంత అభివృద్ధి సీనియర్ శాసనసభ్యులు బండారు సత్యానందరావుతో సాధ్యం



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రయత్నాలకు కార్యరూపం కోనసీమను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని, తద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించాలని,అందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఇటీవల అసెంబ్లీలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గారు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన అంశం త్వరలోనే కార్యరూపం దాల్చనుంది. ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల ఎగువ భాగం (అప్ స్ట్రీమ్ )నందు బోటు రేసు నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఈరోజు కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష సమావేశంలో వెల్లడించారు.జిల్లా పర్యాటక కమిటీ ఆధ్వర్యంలో కోనసీమ జిల్లాలో పాసర్లపూడి, ఆదుర్రు గ్రామాలలో బోటింగ్ టెర్మినల్స్ ఏర్పాటు, కోటిపల్లి నందు టూరిజం రిసార్ట్ మరియు ఆపరేషన్ మేనేజ్మెంట్ నిర్వహణ పనులు, ఆత్రేయపురం లొల్ల లాకుల నందు ఫెడల్ బోట్ రేష్ నిర్వహణ అంశాల పురోగతిపై కమిటీ ఆధ్వర్యంలో సమీక్షించారు.జిల్లా పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లొల్ల లాకులు వద్ద ప్రస్తుతం జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ఉన్న కట్టడాలు, ఎక్విప్మెంట్ జోలికి వెళ్లకుండా మిగిలిన స్థలాన్ని అద్దె ప్రాతిపదికన ఏజెన్సీలకు కేటాయిస్తూ.ఫెడల్ బోట్ రేస్ నిర్వ హణ ద్వారా ఖర్చులు రాబడిని దృష్టిలో ఉంచుకొని పర్యాటక శాఖకు లాభదాయకంగా ఉండేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. పశ్చిమగోదావరి జిల్లా సిద్ధాంతం లాకుల వద్ద స్రైజ్ బోట్ రేస్ మాదిరిగా ఆర్థికపర మైన నమూనాలు రూపొందించి డిసెంబర్ మూడు నాటికి సమర్పిం చాలని కలెక్టర్ ఆదేశించారు. సంక్రాంతి పండుగ వేళల్లో గతంలో బోట్ షికారు నిర్వహించిన మత్స్యకార ఏజెన్సీలను మరియు ఇతర చోట్ల ఇదే తరహా బోటు రేసు నిర్వహిస్తున్న పర్యాటక ఏజెన్సీలను సంప్రదించాలని పర్యాట కశాఖ అధికారులను కలెక్టర్ కోరారు.తదుపరి ఈ ప్రాంతాన్ని రిసార్ట్స్ వంటి వసతుల పర్యాటక కేంద్రంగా తీర్చిద్దేందుకు అవకాశాలు ఉంటాయని అధికారులు అంచనా వేశారు. పర్యాటక అధికారులు పూర్తి స్థాయిలో మెకానిజంపై దృష్టి పెట్టి అంచనా లు రూపొందించాల్సి ఉంది. భూముల విలువ, నిర్మాణాల పెట్టుబడి, రెవెన్యూ రాబడి అన్న కోణంలో ప్రామాణిక ఆపరేషన్ ప్రొసీజర్‌ను రూపొందించాలని కొత్తపేట ఆర్డిఓ శ్రీకర్‌కు కలెక్టర్ భాధ్యతలు అప్పగించారు. కొత్తపేట నియోజకవర్గంతో పాటు కోనసీమ ప్రాంత అభివృద్ధికి సీనియర్ శాసనసభ్యులుగా బండారు సత్యానందరావు చేస్తున్న కృషిని అభినందిద్దాం? అని కొత్తపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.

## అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం ఇచ్చేవారు ప్రాణదాతలు

### పోలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట జితేంద్ర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు అధిక సంఖ్యలో బ్లడ్ డొనేట్ చేసిన విద్యార్థినిలు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం ఇచ్చేవారు ప్రాణదాతలని పోలిట్ బ్యూరో సభ్యులు, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక ఆర్ ఎస్ బీసీ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం జితేంద్ర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రారంభించారు.జితేంద్ర సేవా ఫౌండేషన్ చైర్మన్ మట్టపర్తి జితేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానమే మిన్న అని పెద్దలు పేర్కొన్నారని, పాత్రికేయునిగా జితేంద్ర వ్యవహరిస్తూ జితేంద్ర సేవా ఫౌండేషన్‌ను స్థాపించి ఇలాంటి బృహత్కార్యాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. దానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.నాగమోహన్, ఎవో రెడ్డి సత్యనారాయణల ను అభినందించారు. మరొక అతిథి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు మాట్లాడుతూ ప్రాణా పాయ స్థితిలో ఉన్న పలువురి ప్రాణాలను రక్షించే ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం సమాజానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారు అన్నారు. దీనిపై జితేంద్ర సేవా ఫౌండేషన్ చైర్మన్ జితేంద్రను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి విచ్చేసిన వాసంశెట్టి సత్య, పితాని భానుచందర్, కముజు వెంకటేశ్వరరావు,ఆరుమిల్లి సాయిబాబాలను ఆర్.ఎస్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జితేంద్ర సేవా ఫౌండేషన్ ప్రతినిధులు జోగి మురలీ కృష్ణ,రాయుడు దుర్గా ప్రసాద్, సంసాని సునీల్ కుమార్, సహస్ర బ్లడ్ బ్యాంక్ మేనేజర్ కదలి శ్రీహరి మాజీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మట్టపర్తి సూర్యచంద్రరావు,తోట వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టరేట్లో 75వ భారత రాజ్యాంగ దినోత్సవం

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..డీఆర్వో జె.వెంకటరావు, జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, హౌస్సింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ తదితర అధికారులతో కలిసి డా.బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం భారత రాజ్యాంగ అమలులోకి వచ్చి నేటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా వజ్రోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివిధ శాఖల అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.




## కస్తూరిబా విద్యార్థినులకు
# దుస్తుల పంపిణీ

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు మండలం ఎర్రంపేటలోని కస్తూరిబా బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాలికలకు రెండవ విడతగా డ్రెస్సులను మంగళవారం ఆరోగ్య భారతి, భారత్ వికాస్ పరిషత్ (విజయవాడ) వారి ఆధ్వర్యంలో 80 మంది బాలికలకు నూతన డ్రస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్ ప్రసాద్, సేవా ప్రముఖ ఆవుల సుబ్బారావు, సమరసత సేవా ఫౌండేషన్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ
జిల్లా ఎడిషన్
బుధవారం 27/నవంబర్/2024
www.viswamvoice.com





## శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా
## 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు ఆదేశాలతో ప్రధానో పాధ్యాయులు దాకే సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని, సమానత్వం,సామాజిక న్యాయం మరియు వ్యక్తిగత హక్కుల సూత్రాలు రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయని తెలియజేసి, విద్యార్థిని విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించి, రాజ్యాంగ వజ్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చూపులు కలిసే శుభముహూర్తమే సుఖజీవన నాంది

- నయన మనోహరం వేంకటేశ్వరుని కల్యాణం - బ్రహ్మ ముహూర్తానికి ముందే యోగాసనాలు
- పూజల్లో సంకల్పం, దైవ వివాహంలో మహా సంకల్పం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శుభ ముహూర్త ఘడియల్లో చూపులు కలిసిన వివాహం దాంపత్యం సుఖ జీవనానికి నాంది పలుకుతుందని, అందుకనే మన భారతీయ వివాహ వ్యవస్థ సంస్కృతీ సంప్రదాయంలో కాబోయే వధూవరుల పెళ్లి చూపుల ఘట్టానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని దైవజ్ఞులు నాగంభట్ల గణేష్ శర్మ పేర్కొన్నారు. అందువల్ల పెళ్ళి చూపుల్లో స్త్రీ, పురుషులు ఒకరికొకరు పరస్పరం చూసుకోవాలని, ఆ చూపుల్లోనే ఆ బంధం బలపడు తుందని, వివాహ శుభ ముహూర్త ఘడియలు అంత శక్తివంత మైనవని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వజ్రకూటం శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక బహుళ ఏకాదశి మంగళవారం 26 న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తలు కీర్తి సూర్యనారాయణ, సత్యవతి దంపతుల చేతుల మీదుగా "శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని నయన మనోహరం, అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు పసుపు వాయి దంచుట, పందిరి రాట వేయుట, పంచామృతాలతో అభిషేకం, మంగళ స్నానాలు, పెండ్లి కుమారుని పెండ్లి కుమార్తెను తయారు చేయుట వంటి కార్యక్రమాలను నిర్వహించారు. కాగా మంగళవారం 26 న ఉదయం 7.30 గంటల నుండి పూర్ణకుంభంతో గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లను గ్రామంలోని అన్ని వీధుల్లోనూ ఊరేగించారు. ఆలయం ప్రాంగణంలో 8 గంటలకు భక్తుల సమక్షంలో హెూమాన్ని నిర్వహించారు. 9 గంటలకు శ్రీ స్వామి, అమ్మ వారి కళ్యాణ మహెూత్సవాన్ని ఆరంభించారు. స్వామి, అమ్మ వార్ల కళ్యాణ మహెూత్సవ ఘట్టాన్ని భక్త జనులకు వివరిస్తూ పెళ్లి చూపుల ప్రత్యేకతను వివరించారు. వివాహ వ్యవస్థలో కన్యాదానం ఘట్టం విశిష్టమైనదని, వరదానం వల్ల వంశాభివృద్ధి జరిగితే కన్యాదానం వలన తరతరాలు వర్ధిల్లు తాయని వివరించారు. అలా



సంఖ్యా పరంగా వర్ధిల్లింది ఏ కౌరవ వంశమని, తరువాత నాటి కుటుంబాల్లో 16 మంది సంతానం వరకూ కలిగేదని, ఇప్పుడు ఒకరిద్దరికి తగ్గిపోయిందని, వీటికి మన భారతీయ హిందూ సంస్కృతి సంప్రదా యాకు భిన్నంగా ఆధునిక నవనాగరిత విధానాలే ప్రధాన కారణం అంటూ పెళ్ళి చూపులు ఘట్టం మెదులుకొని నేటి మనిషి సగటు ఆయుప్రమాణం క్షీణత వరకూ వివిధ దశలను, దశ ఉంటే చాలు దిశది ఏముందన్న స్థితికి ప్రజలు చేరుకున్నారన్న వైనాన్ని శ్రీవేంకటేశ్వర స్వామి దివ్య కల్యాణం నేపథ్యంలో ఆధ్యాత్మిక కోణంలో గణేష్ శర్మ అనుగ్రహ భాషణ చేశారు. నిత్యం మనం చేసే పూజల్లో మన సంకల్పం ఉంటే, శ్రద్ధగా వింటే దైవ బోధ బోధపడుతుందని, లేదంటే సంక్రాంతి హరికథా గానంలా అనుగ్రహ భాషణ మిగిలి పోతుంది అన్నారు. పంచాయతీ సర్పంచ్ సకురు గుర్రాజు, వీర మల్లిక దంపతులు నేతృత్వం వహించిన ఈ కార్యక్రమంలో కత్తిపూడి పంచాయతీ ఉపసర్పంచ్ గౌతు సుబ్రహ్మణ్యం (నాగు), ది కత్తిపూడి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌతు అర్జబాబు, ప్రత్తిపాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు, అన్నవరం దేవస్థానం పాలక వర్గం మాజీ సభ్యుడు వాసిరెడ్డి జమీలు, గౌతు స్వామి తదితరులు పాల్గొన్నారు

## వాడవాడలా 75వ రాజ్యాంగ దినోత్సవం

- భావితరాలకు భవిష్యత్తు..భారత రాజ్యాంగం..
- ఘనంగా కరపలో భారత రాజ్యాంగ దినోత్సవం...



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం కరప గ్రామంలో 75 వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసారు అనంతరం రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి వచ్చిన వక్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వైద్య నిపుణులు, బొండా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కరప మండల ప్రజలకు సుపరిచితులు డాక్టర్ బొండా సూర్యరావు, జాతీయ ఎస్సీ నాయకులు పిల్లి శివకుమార్,బచ్చల కామేశ్వరరావు, పివి రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పండుల అశోక్ కుమార్, పి ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్, మాజీ కరప సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, యాళ్ళ పండు, వేళంగి జెమిని, తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన కృషి పట్టుదల అంకుటిత దీక్ష తో రెండు సంవత్సరాల11 నెలల 11 రోజుల్లో రాజ్యాంగం పూర్తి చేసి, నేటి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వజ్రోత్సవన్నీ ప్రతి ప్రభుత్వ కార్యలయాలలో జరపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కరప మండల అంబేద్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు మెండు గోవిందు, ఉపాధ్యక్షులు మోకాన అశోక్ కుమార్, యండమూరి సర్పంచ్ మారెళ్ళ శివ, జెల్ల శివకుమార్, పోలినాటి శ్రీనివాస్, పోల్నటి లక్ష్మణ్, పోల్నాటిశ్రీనివాస్ ( పెద్దారపాడు ) జిల్లెల్లా ప్రసాద్, మొగిలి శ్యామ్ వెంపల రమణ, పులిదిండి రాజు, ముఖ్య సలహాదారులు జార్జి రాజు, పురం ప్రసాద్,మరియు అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తొలుత భారత రాజ్యాంగ పిత మహుడు డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాల్లో పెద్ద రాజ్యాంగం అని, 395-ఆర్టికల్స్,8 - షెడ్యూల్స్,22 -భాగాలుగా మూల రాజ్యాంగం నిర్మించబడిందన్నారు. 26 నవంబర్ 1949లో రాజ్యాంగాన్ని ఆమోదించారాని, 26 జనవరి 1950 నుండి అమలుచేసారన్నారు.26 జనవరి 1930లో లాహెూర్ సమావేశంలో జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్యాన్ని ప్రకటించుకుందనీ అన్నారు. ఆరోజుకు ప్రాముఖ్యతను కల్పించడం కోసం 26 జనవరి 1950లో అమలు చేయడం జరిగిందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎమ్ శేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగం



కుల, మత, వర్గ, ప్రాంతీయ విచక్షణ లేకుండా భారతీయులందరికి సమాన హక్కులు, అవకాశాలను రాజ్యాంగం కల్పించిదన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాదిపతి ఎస్ అప్పనమ్మ మాట్లాడుతూ ప్రవేశిక యొక్క ప్రాధాన్యతను, రాజ్యాంగానికి ప్రవేశిక ముందుమాటగా ఏ విధంగా పరిగణలోకి వస్తుందో తెలియజేసారు. అనంతరం రాజ్యాంగ పీఠికకు సంబంధించిన ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. వెంకట్రావు, ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు,కె. శకుంతల, జి. హారతి, కె. శైలజ, కె. శ్రీదేవి, కె. శ్రీలక్ష్మి, జి.సాయికుమార్, ఎన్. రమేష్,బి. శ్రీనివాసరావు, పి. సుభద్ర, ఎస్.మూర్తి, వి. శీనయ్య, సంగం నాయుడు తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీ తెరిపించాలని మోకాళ్లపై ధర్నా



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 16న అర్ధాంతరంగా నిలిపివేసిన మండలం లోని చిన్నంపేట జీడి పిక్కలు ఫ్యాక్టరీ తెరిపించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మోకాళ్లపై కూర్చుని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రతిపాడు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 16న జీడిపిక్కలు ఫ్యాక్టరీని అర్ధాంతరంగా మూసి వేశారన్నారు. ఫ్యాక్టరీ మూసివేయడంతో వివిధ గ్రామాలకు చెందిన 409 మంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. ఫ్యాక్టరీని తెరిపించాలని గత పది రోజులుగా అనేక విధాల నిరసన చేపట్టిన, అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు కంట చక్రధర్, కర్రీ రాజా, కాకర ప్రసాద్, వనము దుర్గాప్రసాద్, ఎ రామదుర్గ, సిహెచ్ గోవింద్, వై రమేష్, జి వీరబాబు, ఎస్ జయలక్ష్మి, వై శివ వరలక్ష్మి, కె కృష్ణవేణిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు ఉన్నారు.

## ఆటో పల్టీ : 20 మందికి గాయాలు



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు మండలం వీరాపురం మలుపు వద్ద జాతీయ రహదారి 30 పై నుండి సుమారు 20 అడుగుల గోతులోకి మంగళవారం ఆటో పల్టీలు కొట్టింది .ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు కావడంతో కుంట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆటోలో సుమారు 20 మందికి పైగా ప్రయాణిస్తున్నట్లు సమాచారం.

## కాయకల్ప ప్రోగ్రాంలో
## చింతూరు సామాజిక అరోగ్య కేంద్రం రాష్ట్రంలోనే మొదటి స్థానం

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అన్ని ఆరోగ్య సౌకర్యాలలో కాయకల్ప్ ప్రోగ్రామ్ (2023-24) అమలు, గోల్ సూచనలు పాటించి చింతూరు సి హెచ్ సీ మొదటి స్థానం సాధించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2023-24




ఆర్థిక సంవత్సరానికి కాయకల్ప్ కార్యక్రమాన్ని అమలు చేసింది. ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం లక్ష్యాలతో అన్ని ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యాలలో సి హెచ్ సి చింతూరు ముందుందనీ తెలిపారు. కాయకల్ప ప్రోగ్రామ్లో నిర్వహించిన 'ఆయుష్మాన్ భారత్, గున్వత్ స్వాస్థ్య' ఈవెంట్ స్టేట్ లెవల్ ప్రోగ్రామ్ మార్గ దర్శకాలను అనుసరించి చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి పని చేస్తుందనీ సూపర్డెంట్ డాక్టర్ కోటిరెడ్డి తెలిపారు. ప్రజారోగ్య సంరక్షణ సౌకర్యాలలో పరిశుభ్రత, పరిశుభ్రత, సంక్రమణ నియంత్రణ పద్ధతులను ప్రోత్సహించ డంలోనూ, పరిశుభ్రత, ఇన్ఫెక్షన్ నియంత్రణ యొక్క ప్రామాణిక ప్రోటోకాల్లకు కట్టుబడి ఉండటంలో ఆదర్శప్రాయమైన పనితీరును చూపించే అటువంటి పబ్లిక్ హెల్త్కేర్ సౌకర్యాలను ప్రోత్సహించడం, గుర్తించడం జరిగిందన్నారు. పరిశుభ్రత, పరిశుభ్రత , పారిశుద్ధ్యానికి సంబంధించిన పనితీరుపై కొనసాగుతున్న అంచనా , తోటివారి సమీక్ష సంస్కృతిని పెంపొందించడం, సానుకూల ఆరోగ్య ఫలితాలతో ముడిపడి ఉన్న



ప్రజారోగ్య సౌకర్యాలలో మెరుగైన పరిశుభ్రతకు సంబంధించిన స్థిరమైన పద్ధతులను రూపొందించడం, భాగస్వామ్యం చేయడం. జరిగిందన్నారు. 'మేరా అస్పతాల్' (క్లయింట్ యొక్క సంతృప్తి) కింద పనితీరును, కాయకల్ప్ పథకం కింద పర్యావరణ అనుకూలమైన ఆసుపత్రులను అనుసంధానించడానికి. కాయకకల్ప మార్గదర్శకాలు ప్రకారం సి హెచ్ సి చింతూరు ఆసుపత్రి మొదటి స్థానం ఉందని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసారు. మూడు స్థాయిల మూల్యాంకనాలను నిర్వహిస్తోంది, అవి ఇంటర్నల్, పీర్ , ఎక్స్టర్నల్ అసెస్మెంట్ ద్వారా ఖరారు చేశారు అందులో సామాజిక అరోగ్య కేంద్రం రాష్ట్రం లోనే మొదటి స్థానం సాధించింది అని సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవీ కోటిరెడ్డి తెలిపారు. పై కార్యక్రమంలో మొదటి స్థానం సాధించడానికి ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ సహకారంతో, డి సి హెచ్ ఎస్ ఆధ్వర్యం లో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ పుల్లయ్య పర్యవేక్షణలో క్వాలిటీ కన్సల్టెంట్ డి.రాకేష్ సూచనలతో సాధించడం జరిగింది కావున వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు సూపర్డెంట్ డాక్టర్ కోటిరెడ్డి తెలిపారు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురికి జరిమానా, ఒకరికి జైలు

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 7 గురిపై కేసులు నమోదు చేసి మంగళవారం కోర్టులో హాజరుపర్చగా ఒకరికి వారం రోజుల పాటు జైలు,ఆరుగిరికి రూ. 10 వేల చొప్పున 60 వేల రూపాయలు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్



మేజిస్ట్రేట్ కాటం భాను జరిమానా విధించారని ప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు అన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే ఉద్దేశ్యంతో పోలీసులు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారని సిఐ బి.సూర్య అప్పారావు తెలిపారు.

## ఆగిన లారీని ఢీకొట్టిన మరో లారీ డ్రైవర్ మృతి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కత్తిపూడి శివారు సీతయ్యమ్మపేట జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. సీతయ్యమ్మపేట జాతీయ రహదారి పక్కనే ఆగి ఉన్న లారీని ఒడిస్సాలోని రాయగడ్ నుంచి అన్నవరం మీదుగా వేగంగా కత్తిపూడి వైపు వస్తున్న లారీ ప్రమాదవశాత్తూ



ఢీకోట్టింది. ఈ ప్రమాదంలో రాయగడ్ లారీ డ్రైవర్ జన సురేష్ కుమార్ (32) అక్కడి కక్కడేమృతి చెందాడు. ఇతను తన లారీని నడుపుతున్న సమయంలో కునుకుపాటుకు గురవ్వడంతో ఈ ప్రమాదం జరిగి నట్టు భావిస్తున్నారు. సంఘటనా స్థలానికి ఎస్సై శ్రీహరిబాబు చేరు కుని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థుల క్వార్టర్లీ పరీక్షల ఉత్తీర్ణత శాతం అపార్ నమోదు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** జూనియర్ కళాశాల్లో చదువుతున్న విద్యార్థుల విద్యా బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టి క్వార్టర్లీ పరీక్షలు మార్కుల ఆధారంగా ఉత్తీర్ణశాతం మెరుగుపడేలా కళాశాలల ప్రిన్సిపలలు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్లో జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాలతో క్వార్టర్లీ పరీక్షల ఉత్తీర్ణతశాతం, అపార్ నమోదు ప్రక్రియలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నాయని, ఈ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియెట్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థుల విద్యా బోధనలపై ప్రత్యేక దృష్టి




పెట్టాలన్నారు. సమావేశంలో డిఐఈవో జీజీకే.నూకరాజు, వివిధ కళాశాలలో ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగిన పోటీలలో
# గెలుపొందిన వారికి బహుమతులు అందజేత




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా స్థానిక సీతానగరం పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కన్నూరి సతీష్ బాబు ఆధ్వర్యంలోజాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, వక్రత్వం వంటి వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించారు. గెలు పొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.డి సింహాద్రి, శంకర్రావు, బ్రహ్మాజీ, ఉమాదేవి, తమ్మ య్య, ముస్తఫా, పుష్ప, సరళ, శ్రీనివాస్, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యనమదల కాశీ విశ్వనాథ్ కుటుంబాన్ని పరామర్శించిన పెందుర్తి అభిరామ్





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ప్రముఖ సినీ నటులు దర్శకుడు వై కాశీ విశ్వనాథ్ తల్లి మరణ వార్తను తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ పురుషోత్తపట్నం లో ఉన్న కాశీ విశ్వనాథ్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన మాతృ వియోగం నుంచి త్వరగా కోలుకోవాలని వారికి ధైర్యం చెప్పి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పురుషోత్తపట్నం లోనే మాజీ ఎంపీటీసీ షేక్ మీరా షరీఫ్ (రాజు) భార్య మృతి చెందారు. వారి కుటుంబానికి కూడా తన ప్రగాఢ సానుభూతిని పెందుర్తి అభిరామ్ తెలియజేశారు.



బుధవారం/27/నవంబర్/2024
www.viswamvoice.com
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## మిసెస్‌ఆసియా ఇంటర్నేషనల్ 2024లో
# రన్నర్ అప్ గా రత్న మెహెరా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ 2024 పోటీలో మిసెస్ రత్న మెహెరా రన్నర్ అప్ గా నిలిచారు.నవంబర్ 19న జరిగిన గ్రాండ్ ఫినాలేలో మూడు ముఖ్యమైన ఆసియా ఇంటర్నేషనల్ రన్నరప్, మిసెస్ ఎలిగెన్స్ ఆసియా ఇంటర్నేషనల్, మిసెస్ పాపులారిటీ ఆసియా ఇంటర్నేషనల్ బిరుదులతో కిరీటాన్ని ఆమె అందు కున్నారు. తద్వారా ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రముఖ స్థానాన్ని కల్పించారు. మెహెరాకు పోటీలో మొదటి విజయం కాదు. ఆమె ఇంతకుముందు మిసెస్ ఇండియా తెలంగాణ 2023లో రన్నరప్ టైటిల్ గెలుచుకుని , ఆ తర్వాత మిసెస్ ఇండియా 2024లో గౌరవనీయ విజేత కిరీటాన్ని గెలుచుకున్నారు. రాజమండ్రికి చెందిన ఈమె ప్రస్తుతం వ్యాపార పరంగా కుటుంబంతో హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ 2024 పోటీలో మూడు ప్రతిష్టాత్మక టైటిళ్లను గెలుచుకోవడం ద్వారా భారతదేశానికి ఎనలేని గర్వాన్ని తీసుకొచ్చారు. థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో నవంబర్ 13 నుండి 19వ తేదీ వరకు జరిగిన మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ 2024 పోటీలో చైనా, జపాన్,కొరియా, సింగపూర్,మలేషియా, థాయిలాండ్, వియత్నాం తైవాన్‌లతో సహా ఆసియా అంతటా దేశాలకు ప్రాతి నిధ్యం వహిస్తున్న 18 మంది పాల్గొన్నారు. స్వీయ-పరిచయం, జాతీయ దుస్తులు, ప్రతిభ ప్రదర్శన, ప్రశ్నోత్తరాల విభాగం, ర్యాంప్ వాక్‌లు వంటి బహుళ రౌండ్‌లతో కూడిన ఈ పోటీలో పోటీదారుల ప్రమాణాలను చాలా కఠినంగా పరిశీలిస్తారు. అయితే నేషనల్ కాస్ట్యూమ్ రౌండ్‌లో శ్రీమతి మెహెరా నటన హైలైట్‌గా నిలిచింది.భారతదేశ జాతీయ చిహ్నాలు-నెమలి,పులి. దయ,చైతన్యానికి ప్రతీకగా నెమలి, బలం, స్థితిస్థాపకతకు ప్రాతినిధ్యంగా పులి వంటి అందమైన చిత్రణలతో అలంకరించిన చీర ధరిం




చింది. ఆమె కిరీటం,నెమలి ఈకలతో రూపొందింది. ఒక రాజ స్పర్శ జోడించి, సాంప్రదాయ ఆభరణాలతో మొత్తంగా మిసెస్ రత్న మెహెరా భారతీయ స్త్రీత్వమైన శాశ్వత అందం,శక్తిని చాటి చెప్పారు. వరుస విజయాలతో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం పట్ల ఆమెకున్న అభిరుచి,ఆమె ఎడతెగని సాధన తెలియజేస్తున్నాయి. “ఇలాంటి గౌరవనీయమైన వేదికపై నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా భావిస్తున్నాను. ఈ టైటిళ్లను గెలవడం వెనుక ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరి మద్దతుకు నా కృతజ్ఞతలు” అని మిసెస్ రత్న మెహెరా పేర్కొన్నారు. ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అంకాక్షించారు.

## బొడ్డు ఆధ్వర్యంలో నరసన్నకు ప్రత్యేక పూజలు
### - నరసన్న అన్నవితరణకు సహకరించండి



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన బొడ్డు వెంకటరమణ చౌదరి సురేఖ దంపతులు కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం బొడ్డు వెంకటరమణచౌదరి సురేఖ దంపతులు ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో కోరుకొండ నరసన్నను దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నరసన్న పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నరసన్న అన్న సమారాధనకు అనునిత్యం భక్తులు పెద్దఎత్తున విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్తీకమాసం సందర్భంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న “నరసన్న అన్న వితరణ”కు భక్తులు ఆర్థి కంగా సహకరించి, స్వామి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు. భక్తులు భక్తితో తమకు తోచిన విరాళాలు ఇచ్చి, అన్నవితరణకు సహకరించాలంటున్నారు. ఆల య కమిటీ ఆధ్వర్యంలో బత్తుల వెంకటలక్ష్మి, బొడ్డు వెంకటరమణచౌదరి సురేఖ దంపతులకు, ఎన్డీఏ నాయకులకు పూలమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరించారు. అనంతరం బొడ్డు వెంకటరమణ చౌదరి దంపతులు, ఎన్డీఏ నాయ కులు వద్దన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటలక్ష్మి, చిటికెన కృష్ణ దంపతులు, ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాపాక రోడ్డులో దుమ్ము రేపుతున్న ఇసుక ట్రాక్టర్లు
### ఆవేదన చెందుతున్న గ్రామ ప్రజలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** వంగలపూడి ర్యాంపు నుండి వచ్చే ఉచిత ఇసుక ట్రాక్టర్ల వలన దుమ్ము దూళి ప్రతిరోజు ఉవ్వెత్తున ఎగసిపడటం వలన అవస్థలు పడుతున్నామని స్థానిక రాపాక గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం జేస్తున్నారు. ఈ రోడ్డు ఎటువంటి నీళ్ళు తడుపుకు నోచుకోకపోవడం వలన రోడ్డు పైకి రావాలంటే గ్రామస్తులు భయపడు తున్నారు. గత కొద్ది నెలలుగా నేటి కూటమి ప్రభుత్వం వంగలపూడి ఇసుక ర్యాంపు నందు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుకోవచ్చని ఉచిత పాలసీని అమలు చేయడం వలన ప్రతినిత్యం ఈ రోడ్డుపై వంద లాధి ఇసుక ట్రాక్టర్ల వాహనాలు వెళుతుండ టంతో దుమ్ము ధూళి లేచి ప్రజలు నానా అవస్థలు పడాల్సి వస్తుందని, దుమ్ము రహదారి పరిసర ప్రాంత ప్రజలకు ఊపిరితిత్తుల్లోకి వెళు ్తుండటంతో శ్వాస సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నట్లు, ఇంట్లో సామాన్లన్నీ దుమ్ము ధూళితో నిండి పోతున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. ద్విచక్రవాహనంపై ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే భయపడి పోతున్నామని, రాపాక తూముల వద్ద నుండి రాపాక ఊరి చివర వరకూ రోడ్డు అంతా పాడైపోవడం వలన రోడ్డుపై నుంచి దుమ్ము ధూళి ఉవ్వెత్తున వెదజల్లడంతో ఈ రోడ్డుపై ఎదుటి నుంచి వచ్చే వాహనాన్ని సైతం గమనించలేని సందర్భాలు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనచోదకులు ప్రజలు బెంబేలెత్తాల్సిన పరిస్థితి వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులతో పాటు అటు రహదారి సమీప ప్రాంత షాపుల,రోడ్డు సమీప ప్రాంత నివాసితులు సైతం రోడ్డుమీద లేచే దుమ్ము ధూళితో నరకయాతన అనుభవి స్తున్నామని తెలుపుతున్నారు. స్థానిక ప్రజలు చెలరేగిపోతున్న దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. గ్రామస్తులు ఎవరి ఇంటి ముందు వాళ్లే నీళ్లతో తడుపుకునే సందర్భాలు ఎదుర వుతు న్నాయని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, జిల్లా అధి కారులు స్పందించి ఈ రోడ్డు పై నెలకొన్న దుమ్ముధూళి సమస్యకు చెక్ పెట్టే విధంగా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ట్యాంకర్లతో నీటిని పోసి దుమ్ము పైకి లేవకుండా చూడాలని వాహన దారులు, ప్రజలు కోరుతున్నారు.

లేని పక్షంలో రాపాక రోడ్డుమీదగా వెళ్లి ఇసుక ట్రాక్ట ర్లను అడ్డుకుంటామని స్థానిక ప్రజలు తెలియ జేస్తున్నారు.

## డ్రోన్లసహాయంతో నాటు సారా
# తయారీ కేంద్రాలు గుర్తింపు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు, నార్త్ జోన్ ఇంచార్జ్ డి.ఎస్.పి జి. దేవకుమార్ పర్యవేక్షణలో, కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.సత్య కిషోర్, సీతానగరం సబ్ ఇన్స్పెక్టర్ డి. రామ్ కుమార్ మరియు సీతానగరం పోలీస్ స్టేషన్ సిబ్బంది సీతానగరం మండలం ములకల లంక గ్రామ లంకల్లో డ్రోన్ కెమెరాలు ఉపయోగించి వాటి సాయంతో నాటు సారా తయారీ స్థావరాలను గుర్తించి, ఆ స్థావరాలు వద్ద సారా తయారి కోసం నిలవ ఉంచిన సుమారు 1200 లీటర్ల బెల్లపు ఊటను వెలికి తీసి ధ్వంసం చేసారు. మరియు సారా తయారికి ఉపయోగించే ప్లాస్టిక్ డ్రమ్ములు మరియు కట్టెలును కాల్చి వేసి పొయ్యిలను ధ్వంసం చేసారు. సీతానగరం మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై 9440904829 ఇన్స్పెక్టర్ కోరుకొండ సర్కిల్, 9440904832 ఎస్సై సీతానగరం పిఎస్ కు సమాచారం తెలిపిన వ్యక్తులకు తగిన పారితోషకం ఇవ్వబడునని తెలియ జేసారు.



## సుబ్రహ్మణ్యేశ్వర 71వ
# షష్టి మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ
### - 11న 108మంది దంపతులిచే శాంతి కళ్యాణం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర 71వ షష్టి మహోత్సవ గోడ పత్రికను షష్టి కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వర షష్టి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరిస్తూ, డిసెంబర్ 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు షష్టి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ ఏడో తేదీ శనివారం రాత్రి 7 గంటలకు కటకం అన్నపూర్ణాచలం దంప తులచే వీరభద్రుని సంబరం, అనంతరం ఎనిమిది గంటలకు మోపర్తి కృష్ణ దంపతులు స్వామివారి కల్యాణం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భారీ బాణసంచా కాలుపులు ఉంటాయన్నారు.11వ తేదీ 108 మంది దంపతులచే శాంతి కళ్యాణం, తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు గారిచే భక్తులకు అన్నవితరణ ఉంటుందన్నారు. ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. బస్టాండ్ వర్తక సంఘం సభ్యులు, దాతలు,భక్తులు విరివిగా విరాళాలు ఇచ్చి, షష్టి మహోత్సవాలను జయప్రదం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వుల్లి బుజ్జిబాబు, నీరుకొండ బాబ్జి, కటకం సత్య నారాయణ, తాడి హరిచంద్ర ప్రసాద్, బదిరెడ్డి దొర, ముసిణి శ్రీను, లక్ష్మీ రామకృష్ణ, కేతినేడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగానికి
# లోబడి విధులు నిర్వహించాలి
### - 75వ భారతరాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్బంగారాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ ఇతర అధికారులు ఘనంగా నివాళులర్పించారు.భారత రాజ్యాంగ భూమికను అధికారులు,సిబ్బందితో ప్రతిజ్ఞ జిల్లా ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఎస్పీ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్ 26 న ఆమోదించబడిన సందర్భంగా భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని, భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్య రాజ్యాంగ ఫలాలు దేశ ప్రజలందరికి సమాన అవకాశాలు,సమాన విలువ, సమాన గౌరవం, సరిసమాన న్యాయం అందించేలా మనం అందరం కృషి చేయాలనీ, ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తించాలని సూచించారు. రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ, 1947 ఆగస్టు 29న - ఎన్. మాధవరావు, మహ్మద్ సాదుల్లా, బీ.ఆర్ అంబేద్కర్, అల్లాడి క్రిష్ణస్వామి, బీ.ఎన్ రావు, ఎన్. గోపాలస్వామి, బీఎల్ మిట్టర్, డీపీ ఖైతాన్.వీరందరి సమిష్టి కృషి ఫలితంగా మన రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, గుర్తుచేస్తూ వారందరినీ స్మరించు కున్నారు.

ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్)అల్లూరి వెంకట సుబ్బరాజు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళి కృష్ణ, డి.ఎస్.పి(ఏ ఆర్)రవి కుమార్, ఇన్స్పెక్టర్(ఎస్ బి) శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధి కారులు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# తక్షణం అదానీ, జగన్ లను అరెస్ట్ చేయాలి

**- జిల్లా కాంగ్రెస్ యువజన విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం ఘనంగా**

**- మమతా నాగిరెడ్డి,లక్కరాజు రామారావు, డా.టి కె విశ్వేశ్వర రెడ్డి డిమాండ్..**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఉదయం యువజన కాంగ్రెస్ జిల్లా విభాగాల సమావేశం ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు బిల్డర్ బాబీ సారధ్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా.టి.కె విశ్వేశ్వర రెడ్డి పర్యవేక్షణలో సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇన్ ఛార్జ్ మమతా నాగిరెడ్డి ,రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావులు విచ్చేశారు. యువజన కాంగ్రెస్ తో సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు రామారావు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ మమతా నాగిరెడ్డి మాట్లాడుతూ దేశాన్ని నరేంద్రమోడీ, అదానీ కి తాకట్టు పెడుతున్నారని ఆయన్ను అరెస్ట్ చేసే వరకు కాంగ్రెస్ పార్టీ అటు పార్లమెంట్ వేదికగా ఇటు ప్రజల్లోనూ నిరంతర ఉద్యమబాట పడతామని వెల్లడించారు.

దేశంలో గుజరాత్ మోడల్ అని చెప్పినా అక్కడ డ్రగ్స్ కి మోడల్ గా మారిందని చాలా కాలంగా నమోదు అవుతున్న కేసులు చెబుతున్నాయని ఆరోపించారు. తక్షణం అదానీ పై విదేశాల్లో కేసులు ఉన్నందున ఇక్కడ కూడా ఆయన పై కేసు పెట్టి అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నేతలు డిమాండ్ చేశారు. అదే విధంగా రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి రాజమండ్రి పేపర్ మిల్లు సెంటర్ లో ఉన్న అంబెడ్కర్ విగ్రహం వరకు టి.కె విశ్వేశ్వర రెడ్డి, బిల్డర్ బాబీ నేతృత్వంలో తీన్మార్ తో ర్యాలీ జరిపి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నేతలు నింపారు. అనంతరం రాజ్యాంగ రూపకర్త బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పి సీ సీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, జిల్లా కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు పట్నాల శ్రీనివాస్, పలువురు పార్టీ నేతలు, పెద్దలు,యువత ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీరంగపట్నం చెరువులో స్నానానికి దిగి వ్యక్తి మృతి

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో ఉన్న చెరువులో స్నానానికి దిగి రాపేటి శ్రీను (42) మృతి చెందినట్లు కోరుకొండ ఎస్సై శ్యామ్ సుందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మంగళవారం స్నానానికి చెరువులోకి దిగి, ఈత రాకపోవడంతో మునిగిపోయి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. అయితే మృతదేహం కనిపించకపోవడంతో పోలీసుల ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు వెలికితీసామన్నారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి సమాచారం తెలిసిన వెంటనే కోనేరు వద్దకు చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రంగారావు కేసు నమోదు చేసి, పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రంగారావు, సిబ్బంది పాల్గొన్నారు.



## నగరంలో ఆట స్థలాలను అభివృద్ధి చేయాలి

**- డివైఎఫ్ఐ డిమాండ్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి నగరంలో ఉన్నటువంటి ఆట స్థలాన్ని అభివృద్ధి చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నాం అని కన్వీనర్ వి.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాంబాబు మాట్లాడుతూ నగరం నడి బొడ్డున ఉన్నటువంటి నాగుల చెరువు వద్ద ఉన్న మున్సిపల్ స్టేడియం ను అభివృద్ధి చేయాలనీ, ఆటలు ఆడుకునందుకు వచ్చిన ప్రజలకు కనీస అవసరాలు,మంచి నీరు, కూర్చోడానికి నీడ,బెంచిలు ఏర్పాటు చేయాలనీ,దీనిపై మున్సిపల్ కమిసనర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.





## ఘనంగా భారత రాజ్యాంగ 75వ దినోత్సవ వేడుకలు

**- ఆదివాసి జేఏసీ, పారా లీగల్ వాలంటీర్స్**



**దేవీ పట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** రంపచోడవరం నియోజకవర్గం దేవీ పట్నం మండలం, ఇందుకూరు గ్రామంలోని ఎంపీపీ స్కూల్ నందు ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత రాజ్యాంగం ఏడవ దశాబ్దంలో పయనిస్తున్నది. తరతరాల చారిత్రక భిన్నత్వానికి ప్రగాఢ న్యాయం చేస్తూ ఏకత్వాన్ని ప్రతిబింబించాలనే ప్రజావాంచల నేపథ్యంలోనే నూటికి నూరు శాతం కాకపోయినప్పటికీ రాజ్యాంగ రచన జరిగింది. జనసంఖ్యతో నిమిత్తం లేకుండా వివిధ జాతుల ప్రజల చారిత్రక, సామాజిక, రాజకీయ నేపథ్యంలో ఆయా ప్రజలకు రాజ్యాంగ పరమైన రక్షణలు కల్పించడం జరిగింది.వాటిని కాపాడే భాధ్యత కూడా రాజ్యాంగ మే తీసుకొంది.భారత ప్రభుత్వాలూ, ప్రజలు భేషరతుగా దీనికి కట్టుబడి వుండాలి... ఈ క్రమంలోనే భారత రాజ్యాంగం ఆదివాసుల హక్కుల రక్షణ కోసం రాజ్యాంగంలో పొందుపరచబడిన 5వ షెడ్యూల్,6వ షెడ్యూల్ ఎంతో ప్రాధాన్యత కలిగివున్నది.రాజ్యాంగ బద్ధ మైన ఆదివాసుల స్వయంపాలనను ఈ రెండు షెడ్యూల్లు స్పష్టంగా వివరించి వున్నాయి.దీన్ని కచ్చితంగా, పకడ్బందీగా అమలు చేయాల్సిన భాధ్యత భారత రాజ్యం పైన, ప్రభుత్వాల పైన ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పైనా వుంది.ఐతే కాలక్రమంలో అనేక వక్ర భాష్యాలు తీసుకొస్తూ “న్యాయం,సమానత్వం” అనే ముసుగులో ఆదివాసుల రాజ్యాంగ హక్కులను చట్టాలను నిర్వీర్యం చేసే అన్ని కుట్రలను ఆది వాసులు తిప్పికొట్టాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ పిలుపునిచ్చారు. మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర మాట్లాడుతూ ఈ ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందన్నారు.కావున ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యచించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందు డా.బి.అర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పిం చామన్నారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, ఆదివాసీ జేఏసీ దేవీ పట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,ఈక రాంబాబుదొర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయంచేసేవారు ఉన్నారనే ధైర్యం నింపాలి

**పేదలకు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలి- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్య వైద్యం ఇతర అవసరంలో ఉన్నవారికి సాయం చేసేందుకు నగర ప్రముఖులు,దాతలు ముందుకు రావాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు.వైద్యం కోసం, క్రీడాకారులకు, విద్యార్థులకు చదువు నిమి త్తం తదితరులకు తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రతి 15 రోజులకు ఒకసారి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం జరుగు తుందన్నారు. చదువుకునే విద్యార్థులు, వైద్యం అవసరమయ్యే వారు, కుటుంబ పెద్దను కోల్పోయి సాయం కోసం ఎదురు చూసేవారు ఎంతోమంది ఉన్నారు. వారందరి అవసరం పూర్తిగా తీర్చడం సాధ్యం కాక పోవచ్చుకాని అడిగితే పెద్దమ నసుతో సాయం చేసేవారు సమాజంలో ఉన్నా రనే ధైర్యం వారిలో నింపాల్సిన ఉందన్నారు. అందుకే ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. ప్రభుత్వం అందరికీ సహాయం చేయలేదని సమాజ సేవలో దాతలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. గతంలో తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా నెలకో రెండు నెలలకో ఒక కార్యక్ర మం చేసే వాళ్ళమని, ఇప్పుడు 15 రో జులకు ఒక సేవా కార్యక్రమం చేస్తున్నా మన్నారు. తెలు గుదేశం పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం





- ఓ ఎన్ జి వి అసెట్ లో 75వ ‘సంవిధాన్ దివస్’
- బాబా సాహెబ్‌ను సవరించుకుంటూ ఘన నివాళి
- రాజ్యాంగ సూత్రాల పట్ల ఐక్యతకు, నిబద్ధత కలిగి ఉండాలి
- ఓ ఎన్ జి సీ ఉద్యోగులు ఏవి ఏ అప్పారావు రోడ్డు నుండి బేస్ కాంప్లెక్స్ వరకు వాకథాన్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్.భారతదేశం సమగ్ర రాజ్యాం గాన్ని రూపొందించడంలో అంబేద్కర్ కీలక పాత్ర మరియు దాని విలువల గురించి అవగాహన పెంచడానికి, ఓఎన్జిసి రాజమండ్రి అసెట్ 75వ సంవిధాన్ దివస్‌ను జరుపుకుంది.ఈ కార్యక్రమంలో గోదావరి భవన్‌లోని బేస్ కాంప్లెక్స్‌లో ‘వాకథాన్’, ఉపన్యాసం జరిగింది. ఆనాల వెంకట అప్పారావు రోడ్డు నుండి రాజమండ్రి బేస్ కాంప్లెక్స్ వరకు వాకథాన్‌తో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో దాదాపు 200 మంది ఓఎన్జిసి ఉద్యోగులు, సమిష్టి సభ్యులు మరియు కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డాక్టర్ అంబేద్కర్ నిర్దేశించిన రాజ్యాంగ సూత్రాల పట్ల ఐక్యతకు, నిబద్ధతకు ఈ ఈ పాదయాత్ర ప్రతీక నిలిచింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఒడిశా మాజీ ప్రధాన కార్యదర్శి రామచంద్రు తేజావత్ పాల్గొని,ముందుగా డాక్టర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం లోని అత్యంత సమగ్రమైన, చైతన్యవం తమైన రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన చేసిన స్మారక సహకారాన్ని, దృఢత్వాన్ని వశ్యతతో సమతుల్యం చేయడం, దాని ప్రాథమిక నిర్మాణంలో రాజీ పడకుండా అనుకూలతను నిర్ధారించడం వంటి భారత రాజ్యాంగ సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కులం, జాతి లేదా మతంతో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తి అభివృద్ధికి సమాన అవకాశాలు ఉన్న సమాజాన్ని సృష్టించాలనే డాక్టర్ అంబేద్కర్ దృష్టిని,యువ ఉద్యోగులు, విద్యార్థులను రాజ్యాంగాన్ని చదవాలని, సమాజ పురోగమనా నికి దాని విలువలను మలచుకోవాలని ప్రోత్సహిస్తూ మాట్లాడారు. గ్రూప్ జనరల్ మేనేజర్ (ప్రొడక్షన్), జయంత్ కుమార్ మాట్లా డుతూ రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవం సందర్భంగా అభినందనలు తెలిపారు.భారత రాజ్యాంగం విలువలతో అందరికీ జ్ఞానోదయం చేశాడు మరియు దేశాన్ని కలిసి ఉంచడంలో దాని పాత్రను నొక్కి చెప్పాడు.భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన అవకాశాలను, చట్టం నుండి సమాన రక్షణను ఎలాగ పొందామో అని తెలిపారు. హెడ్ ఫార్వర్డ్ బేస్, టీవీఎస్ ప్రసాద్ మన ప్రజాస్వామ్యం యొక్క మూడు స్తంభాలు అంటే కార్యనిర్వాహక, శాసన మరియు న్యాయవ్యవస్థ మధ్య అధికార సమతుల్యతను కొనసాగించడం లో భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి కూడా మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని అవయవాలకు సమష్టిగా, సమర్ధవంతంగా పనిచేయడానికి మన రాజ్యాంగం ఎలా అధికారాన్ని కల్పిస్తోందని ఆయన వివరించారు. జనరల్ మేనేజర్ (జియాలజీ) ఏ ఐ సి ఎస్ టి ఈ డబ్ల్యూ ఏ చైర్మన్ కొమ్ము సత్యనారాయణ రాజ్యాంగ ప్రధాన రూపశిల్పిగా డాక్టర్ అంబేద్కర్ జీవితానికి మరియు వారసత్వానికి నివాళులర్పించారు.

## ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం

- అంబేద్కర్‌కు ప్రజా ప్రతినిధులు, నాయకుల ఘన నివాళులు
- ఆశయ సాధనకు కృషిచేయాలని పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే నేడు అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం వర్ధిల్లుతోందని,ఆయన స్ఫూర్తితో అందరూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి కృషి చేయాలని పలువురు ప్రజా ప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు.75 వ రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద కోరుకొండ చిరంజీవి అధ్యక్షతన తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు,వైఎస్ఆర్ సిపి పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ గుడూరి శ్రీనివాస్,మాజీ నగర శాసనసభ్యులు రౌతు సూర్య ప్రకాశరావు,ఎపి హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిళా రెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, మాజీ ఎంపీ జి.వి హర్షకుమార్ తనయుడు జివి సుందర్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అంబేద్కర్ అందరివాడిగా కీర్తింపబడ్డారని, ఆయన సాధనకు కృషిచేసి రాజ్యాంగం కల్పించిన హక్కుల ను అందరూ సమానంగా అనుభవించేందుకు అహర్నిశలు కృషిచేయాలన్నారు.ఎంతో ముందు చూపుతో దేశ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని భావిత రాలకు కూడా మేలు జరిగేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అందరూ ముందుకు సాగాలని, అటువంటి మహనీయుల ఆశయాలను అందిపుచ్చు కుని ముందుకు సాగడమే ఘనమైన నివాళి అర్పించి నట్లవుతుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే భారత్‌తో పాటు చాలా దేశాలకు ప్రామాణికంగా ఉండటం అందరికి గర్వకారణ మన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కుల పరిరక్షణతో పాటు రాజ్యాంగం కల్పించిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అందరితోనూ రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి దారా ఏసురత్నం, రేలంగి శ్రీదేవి, కప్పల వెలుగు కుమారి, కాశీ నవీన్ కుమార్, తురకల నిర్మల, సిద్ధ గిరి, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎమ్.సందీప్, సాంఘిక సంక్షేమ డివిజన్ అధికారి పీవీడి ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ ఎం.బాబి జాన్, వసతి గృహాల అధికారుల జిల్లా అధ్యక్షులు ముప్పిడి రాజు, దాసి వెంకటరావు, అజ్జరపు రమేష్, రేగుళ్ల శ్రీధర్, బేసరి చిన్ని, మొకమాటి సత్య నారాయణ, నీలాపు వెంకటేశ్వరరావు, నగర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చినరాజు, మోతా నాగలక్ష్మి, ఖండవల్లి లక్ష్మి, తాళ్లూరి విజయ్ కుమార్, యర్రా రామకృష్ణ, ధూపాటి మధుమూర్తి, జి.సువర్ణ రాజు పోస్టల్ డిపార్ట్మెంట్, నీలపు శ్రీనివాసరావు, ఉసురుమర్తి రామారావు, అర్ధాల కుమార్ బాబు, పాము బాబు రావు, బోయినపల్లి కరుణాకర్, గొట్టిముక్కల అనం తరావు, చిట్టిబాబు, బీసీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు సానబోయిన రామారావు, ఎల్వి ప్రసాద్, కెకె సంజీవరావు, బి.జార్జ్ అంథోని, రాచర్ల నాగేశ్వరరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావు, అడబాల రామకృష్ణ, వై.రంగబాబు,తగరం సురేష్, కాలెపు సాయిరామ్,తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద సంఘాలు రోడ్డెక్కి ధర్నాలు చేయటం ఆశ్యాస్పదం సిగ్గుపడే విధంగా ఉంది

- తెలుగు రాష్ట్రాల్లో న్యాయవాదులపై జరిగే దాడుల పట్ల స్పందించకుండా తమిళనాడు ఘటనపై విధులు భహిష్కరించటం దురదృష్టం .
- ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా) మేడా శ్రీనివాస్ ఆక్షేపణ..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తమిళనాడులో న్యాయవాదిపై జరిగిన దాడి ఘటన అమానుష్యం.ఆ ఉన్మాద ఘటనను ఆలా ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ తీవ్రంగా ఖండిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో న్యాయవాదు లుపై జరుగుతున్న హత్యలు, దాడులు పట్ల కొంతమంది నాయ్యవాద సంఘ నేతలు మోనం వహిస్తు న్యాయవాదుల హక్కులు, భద్రతను విస్మరిస్తున్నారు.కొంతమంది న్యాయ వాద ముసుగు నేతలు కొన్ని కార్పొరేట్ రాజకీయ పార్టిలకు సహచర న్యాయవాదుల భవిష్యత్ ను తాకట్టు పెట్టేసున్నారు.ఆ ముసుగులో సొంత లాభాలు పొందుతున్నారు.గత అనేక న్యాయవాదుల పోరాటాల్లో న్యాయవాదుల కోసం కన్నా రాజకీయ పార్టి లకు మేలు జరిగే ఉద్యమాలే వున్నాయి.ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ కోసం జరిపిన ఉద్యమాలు సైతం న్యాయవాదుల చేత కొన్ని కార్పొరేట్ రాజకీయ పార్టీలు జరిపించాయి.ఏ ఒక్క కార్పొరేట్ రాజకీయ ప్రజా ప్రతినిధి కూడా ఆ ఉద్యమం లో భాగస్వాములు కాలేదు అనేది ప్రస్పుటం,ఆలా తో పాటుగా కొన్ని న్యాయవాదుల సంఘాలు,కొంతమంది న్యాయవాదులు నిజాయితీగా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి ప్రజలకు,భూ స్వాములకు మేలు జరిగే విధంగా చట్ట పరమైన హక్కుతో నేటికి పోరాడుతున్నారు. కొంత మంది న్యాయవాద సంఘాల నేతల మాయలో పడి న్యాయవాదులు అక్కరకు లేని ఉద్యమాల్లో పాల్గొం టారు. కేసులు కట్టించుకుని భవిష్యత్ ను పాడు చేసుకుంటున్నారు. అదే విధంగా తమిళనాడులో ఒక గౌ.జడ్జి గారు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక న్యాయవాదులను ఉద్దేశిస్తు ఆ రాష్ట్రాల్లో ఎన్రోల్మెంట్ అవుతున్న న్యాయవాదులను, లా ఇనిస్టిట్యూషన్స్ ల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఒక తీర్పులో కామెంట్ చేసిన వైనంపై ఈ కొంతమంది న్యాయవాద ముసుగు నేతలు స్పందించక పోగా ఆలా నుండి లిఖిత పూర్వకంగా ఇచ్చినా నేటికి స్పందించ పోవటం చూస్తుంటే ఈ ముసుగు నేతలకు న్యాయవాదుల భద్రతపై , భవిష్యత్ పై గల



చిత్తశుద్ధి అర్ధం అవుతుంది. తమిళనాడు లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర న్యాయవాదుల మనోభా వాలకు విరుద్ధంగా వెలువడిన ఒక తీర్పు పైన , న్యాయవాదుల భద్రత పైన ఆలా సంస్థ నుండి స్వర్గీయ కీర్తి. శే. శ్రీ ఎస్ ఆర్ సంకు గారి కృషి ఆశయ సాధనతో నేటికి న్యాయవాదుల భద్రత కోసం శ్రమి స్తున్నది “ఆలా” అని చెప్పుకోవటానికి గర్వంగా వుం టుందని ఆలా ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ తెలిపారు.

## ఆర్ఎంపీ, పీఎంపీ లు ఐకమత్యంగా ఉంటేనే గుర్తింపుసాదించగలం

**- పీఎంపీ జాతీయ కార్యదర్శి వీబీటీ రాజు**

**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్:** ఫెడరేషన్ ఆఫ్ కమ్యూనిటీ పారామెడిక్స్ అసోసియేషన్స్ ఆంధ్రప్రదేశ్ (ఆర్ఎంపీ,పీఎంపీ అసోసియేషన్స్) రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశం మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు రొక్కం నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన గుంటూరు బ్రాడీపేట సీపీఎం పార్టీ ఆఫీసు ఆవరణలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పీఎంపీ జాతీయ కార్యదర్శి, ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వీబీటీ రాజు పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఆరోగ్య సమాజంలో కీలకమైన ఆర్ఎంపీ, పీఎంపీ లు ఐకమత్యంగా పోరాడితేనే గుర్తింపు సాదించ గలమని అన్నారు.ప్రస్తుతం ప్రజలను ఇబ్బంది పెడుతున్న క్యాన్సర్ పై క్షేత్ర స్థాయిలో, మండలాల స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే అధునాతన వైద్య విధానాలపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎమ్ఎన్ రాజు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు నిలిచిపోయిన శిక్షణ ను తిరిగి పునరుద్ధరణ చేసి ఆర్ఎంపీ పీఎంపీ లను గుర్తిం




చేందుకు ఇచ్చిన హామీని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎమ్ శేషసాయి స్వాగతం పలికారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బళ్ళా శ్రీనివాసరావు, కోశాధికారి కే కృష్ణమూర్తి,పర్ల దస్తగిరి,ఎస్కే ఖాజా వలి,జి కృష్ణమూర్తి,టి రాధాకృష్ణ,తోరాటి ప్రభాకరరావు, ఎమ్ జయరామ్ లు ప్రసంగించారు.ఈ కార్యక్ర మానికి ది ఆర్ఎంపీ పీఎంపీ కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహాయ సహకారం అందజేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నాయకులు సత్తార్, ఎస్కే బాబు, జి శివరామకృష్ణ,టి నరసింహ రావు, బర్కతుల్లా, చంద్రశేఖర్, ప్రసూన, సాంబశివ రావు, శ్రీనివాసరావు, హబిబుల్లా, రమేష్, మాధవ్, నాగ మల్లేశ్వర రావు పాల్గొన్నారు.



సినీ వాయిస్ CINEMA

## మాస్ కా దాస్ అడుగులు ఎటువైపు..?

తన సినిమాలతో యువ హీరోలలోనే ఒక సెపరేట్ క్రేజ్ తెచ్చుకున్నాడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్. కెరీర్‌లో ఒక్కో మెట్టు ఎక్కుతూ తన సినీ ప్రయాణం సాగిస్తున్నాడు. ఈ ఇయర్ ఆల్రెడీ గామీ, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విశ్వక్ సేన్ రీసెంట్ గా మెకానిక్ రాకీ అంటూ మరో సినిమాతో పలకరించాడు. రవితేజ ముళ్లపూడి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా ఫస్ట్ డే టాక్ పర్వాలేదని అనిపించినా తర్వాత మాత్రం డీలా పడ్డది. యువ హీరోల్లో తన మాస్ స్టామినాతో ఆన్ అండ్ ఆఫ్ స్క్రీన్ లో హడావిడి చేస్తున్న విశ్వక్ సేన్ అసలైతే గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతోనే తన రేంజ్ పెంచుకోవాల్సి ఉన్నా సినిమా అనుకున్నంత సక్సెస్ అవ్వలేకపోయింది. అయినా సరే నిర్మాతలకు లాస్ ఇవ్వలేదు. ఐతే గ్యాంగ్స్ ఆఫ్ గోదావరితో మిస్సైన ఆ టార్గెట్ ని మెకానిక్ రాకీతో అందుకుంటాడు అనుకున్న విశ్వక్ సేన్ ఈ సినిమాతో కూడా డిజప్పాయింట్ చేశాడు. యువ హీరోగా తన దగ్గరకు వచ్చిన కథల్లో బెస్ట్ వన్ ని సెలెక్ట్ చేసుకుని సినిమాలు చేస్తున్నాడు విశ్వక్ కానీ సినిమాలు మాత్రం ఆశించిన రేంజ్ లో బజ్ క్రియేట్ చేయలేకపోతున్నాయి. ఒకవేళ బజ్ వచ్చినా సరే సినిమాలు సక్సెస్ అవ్వట్లేదు. మరి మిస్టేక్ ఎక్కడ జరుగుతుంది అని గుర్తించి విశ్వక్ ఇక మీదట అయినా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని చెప్పొచ్చు. యువ హీరోలంతా కూడా 100 కోట్ల కలెక్షన్స్‌తో పరుగులు తీస్తున్నారు. వారితో పోల్చితే విశ్వక్ వెనకపడ్డాడని చెప్పొచ్చు. 100 కోట్ల స్టామినా ఉన్న హీరో అని తెలిసినా ఎందుకో సరైన కథలు పడక విశ్వక్ వెనకపడిపోతున్నాడు. మెకానిక్ రాకీ తర్వాత రాబోయే సినిమా లైలా కూడా ఎంటర్టైన్మెంట్ బేస్ తోనే వస్తుంది. ఆ సినిమాలో విశ్వక్ సేన్ లేడీ గెటప్ లో నటిస్తున్న విషయం తెలిసిందే. మరి విశ్వక్ సేన్ 100 కోట్ల సినిమా ఏది అవుతుందా అని మాస్ కా దాస్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విశ్వక్ సేన్ కి ఒక మంచి మాస్ హిట్ పడితే మాత్రం అతని స్టామినా ఏంటన్నది ప్రూవ్ అవుతుంది. లైలా తర్వాత సినిమా అయినా విశ్వక్ పర్ఫెక్ట్ ప్లాన్ చేసుకుంటాడేమో చూడాలి. ఐతే కెరీర్ ఎలా ఉన్నా తను మాత్రం వరుస సినిమాలు చేస్తూ ఉంటానని అంటున్నాడు విశ్వక్ సేన్.

## రెండున్నరేళ్ల తర్వాత బుట్టబొమ్మ బరిలోకి!



ముంబై బ్యూటీ పూజాహెగ్డే మళ్లీ సౌత్ లో కంబ్యాక్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఎంత వేగంగా సౌత్ ని వదిలి నార్త్ కి వెళ్లిందో? అంతే వేగంగా మళ్లీ తిరిగొచ్చింది. బాలీవుడ్ లో పరాజయాలు అమ్మడినికి బ్యాక్ టూ పెవిలీయన్ అనిపించాయి. లక్కీగా కోలీవుడ్... టాలీవుడ్‌లో అవకాశాలు వచ్చాయి. సాధారణంగా ఇలా వెళ్లిన హీరోయిన్‌కి ఛాన్సులు రావు. ఆవిషయంలో అమ్మడు ఎంతో లక్కీ అనే చెప్పాలి. ఇక అమ్మడు తమిళ్ లో రెండున్నరేళ్ల తర్వాత మళ్లీ మ్యాకప్ వేసుకుంది. ప్రస్తుతం దళపతి విజయ్ 69వ చిత్రంలో హీరోయిన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. సినిమా షూటింగ్ కూడా ఇప్పటికే ప్రారంభమైంది. విజయ్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. తాజాగా పూజాహెగ్డే కూడా టీమ్ తో జాయిన్ అయింది. నిన్నటి నుంచి టీమ్ తో కలిసి పనిచేస్తుంది. విజయ్ సినిమా తర్వాతే బాలీవుడ్ కి వెళ్లిపోయింది. మళ్లీ అదే విజయ్ సినిమాతో కంబ్యాక్ అవుతోంది. విజయ్ హీరోగా నటించిన బీస్ట్‌లో అమ్మడు నటించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా రిలీజ్ అయి రెండున్నరేళ్లు అవుతుంది. ఆ తర్వాత మళ్లీ కోలీవుడ్ సినిమా చేయలేదు. బాలీవుడ్‌లో బిజీగా ఉండటంతో ఇక్కడి సినిమాలపై ఫోకస్ పెట్టలేదు. అలా కోలీవుడ్ కి దూరమైన పూజా మళ్లీ అదే విజయ్ సినిమాతో కంబ్యాక్ అవ్వడం విశేషం. ఈసినిమాలో అవకా శం రావడం పట్ల విజయ్ కూడా కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. బీస్ట్‌లో అమ్మడి పెర్ఫార్మెన్స్ నచ్చడంతోనే దర్శకుడు హెచ్. వినోథ్ పూజాహెగ్డే పేరును పరిశీలిం చమని సూచించారు. అందులో నటనతో పాటు, డాన్సుల్లోనూ బాగా చేసింది. దీంతో వినోథ్ కూడా పూజాని ఫైనల్ చేసారు. ఇటీవలే సూర్య 44వ చిత్రానికి కూడా కమిట్ అయింది. ఇటు తెలుగులోనూ పూజాహెగ్డే కొన్ని సినిమాలకు సైన్ చేసిన సంగతి తెలిసిందే. నాగచైతన్య, సాయితేజ్ హీరోలుగా నటిస్తున్న కొత్త చిత్రాల్లో బుట్టబొమ్మనే హీరోయిన్.

## అందాల మెరుపులతో ఊరించేస్తున్న ఊర్వశి రౌతేలా



వరుస సినిమా ఆఫర్స్‌తో ఫుల్ జోరులో ఉంది ఊర్వశి రౌతేలా. రోజు రోజుకు గ్లామర్ డోస్ మరింత పెంచేస్తూ కుర్రకారు ను తెగ అట్రాక్ట్ చేస్తుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో ఐదారు చిత్రాలు ఉన్నాయి. అటు ఫొటో షూట్‌లో సోకుల న్నీ వడ్డించేస్తూ రెచ్చిపోతుంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి ఈ ముప్పై యేళ్ల ముద్దుగుమ్మ రోజు రోజుకు గ్లామర్ డోస్ మరింత పెంచేస్తూ చిత్తు చేస్తుంది. తాజాగా ఫొటో షూట్‌లో సోకులన్నీ ప్రదర్శించేస్తూ చిత్తు చేస్తుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో ఆరేడు చిత్రాలు ఉన్నాయి. తెలుగులో బాలయ్య మూవీలో కూడా ఈ బ్యూటీ ప్రత్యేక సాంగ్‌లో అలరించబోతుంది. భారతీయ సినిమా పరిశ్రమలో ప్రసిద్ధి పొందిన నటిగా, మోడల్‌గా, డ్యాన్సర్‌గా రాణిస్తుంది. 1994 ఫిబ్రవరి 25న ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ లో జన్మించిన ఊర్వశి, చిన్నతనంలోనే తన అందం, అభినయంపై ఆసక్తి పెంచుకుని, మోడలింగ్ రం గంలో అడుగు పెట్టింది 2012లో మిస్ ఇండియా యూనివర్స్ కిరీటాన్ని గెలు చుకో వడం, తద్వారా ప్రపంచవ్యాప్తంగా తన పేరు ప్రతిష్ఠలు పొందడం జరి గింది 2013లో విడుద లైన "సింగ్ సాబ్ ది గ్రేట్" ద్వారా ఊర్వశి బాలీవుడ్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించింది.


## ద్వారపూడిలో భారత రాజ్యాంగ దినోత్సవం



**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట మండలం ద్వారపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవితాల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం స్టాఫ్ సెక్రెటరీ గండి స్వామి ప్రసాద్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బండారు రాము, దంగేటి శ్రీనివాసరావు భారత రాజ్యాంగ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### 68వ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్.అండర్ -14
## క్రికెట్ జెర్సీను ఆవిష్కరించిన గంధం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బాలుర ఉన్నత పాఠశాల లో జరుగుతున్న 68 వ రాష్ట్ర స్థాయి ఎస్ . జి.ఎఫ్.అండర్ -14 క్రికెట్ జెర్సీ ను టిడిపి నాయకులు గంధం పల్లంరాజు ఆవిష్కరిం రించారు ఈ సందర్భంగా గంధం పల్లం రాజు చేతుల మీదుగా క్రీడాకారులకు టి షర్ట్స్ పంపిణి చేశారు. ప్రధాన ఉపాధ్యాయురాలు రాజరాజేశ్వరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రవి, ఉంద్రు ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమే లక్ష్యం, సేవే మార్గం

**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రేమే లక్ష్యం, సేవే మార్గంగా నడుస్తూ మనకున్నంతలో ఎదుటవారికి సహాయ పడాలని టిడిపి మహిళా మెండి కమల అన్నారు. స్థానిక జనకళ్యాణ్ వెల్ఫేర్ సంస్థ మేనేజర్ జి శ్రీను ఆద్వర్యంలో జరిగిన పెయ్యల పద్మేశ్వరి జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు.





ఏఆర్టీ ఐసిటిసి కౌన్సిలర్ చంద్రశేఖర్ , డిఎస్ఆర్సీ కౌన్సిలర్ కవిత ముఖ్య అతిదులుగా పాల్గొని కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించి, అనంతరం హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహార వితరణ అందజేశారు. ఈసంధర్భంగా పలువురు మాట్లాడుతూ హెచ్ఐవి బాధిత పిల్లలు పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా మందులు వాడుతే ఆర్యంగా జీవిస్తారని సూచించారు. ఈసంధర్భంగా పద్మేశ్వరి మాట్లాడుతూ ప్రతినెలా పది మంది హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహార వితరణ చేస్తానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జనకళ్యాణ్ వెల్ఫేర్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ జి. శ్రీను, ఏ ఎన్ ఏం రమణి, ఓ ఆర్ డబ్ల్యూ శాంతి, జ్యోతి, శ్రీనివాస్, లోకేష్, పిఈ శ్యామలా తదితరులు పాల్గొన్నారు.

## 75వ రాజ్యాంగదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రియదర్శినీ బాలవిహార్ విద్యార్థినీ విద్యార్థులు రాజ్యాంగ ప్రతిజ్ఞ




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** 75వ రాజ్యాంగదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రియదర్శినీ బాలవిహార్ విద్యార్థినీ విద్యార్థులచే స్కూలు అసెంబ్లీలో ఎఎస్సార్ మూర్తి ఆంగ్లంలోనూ, బి.నానీకుమారి తెలుగులోను రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించారు. పదవ తరగతి విద్యార్థినులు రాజ్యాంగ దినంపై పాటను పాడారు.రాజ్యాంగ దినం యొక్క ప్రాముఖ్యతను తెలియ చెప్పే వివిధ కళాకృతులను, బొమ్మలను, చిత్రాలను ప్రదర్శనగా ఉంచి రాజ్యాంగం విశిష్టతను వాటితో సరిపోలుస్తూ కరస్పాండెంట్ బుద్ధచంద్రదేవ్ ప్రసంగపాఠం చెప్పారు. ఈ ప్రదర్శనలో పాత న్యాయదేవత ప్రతిమతో బాటు కొత్త న్యాయదేవత ప్రతిమను ట్యాబ్ లో ప్రదర్శించారు. అంతే కాకుండా రాజ్యాంగ కర్త అంబేద్కర్ ప్రతిమ,నాలుగు సింహాల ముఖాలతో మన దేశ జాతీయ చిహ్నం ప్రతిమ,చెడు అన వద్దు చెడు విన వద్దు చెడు కన వద్దు అని తెలిపే మూడు కోతుల ప్రతిమ,దండి యాత్ర ప్రతిమ,హిందూ,ముస్లిం, క్రైస్తవ మత చిహ్నాలు తెలిపే




ప్రతిమలు,బౌద్ధ,జైన,సిక్కు మత ప్రవక్తల ప్రతిమలతో బాటు భరతమాత,అంబేద్కర్ చిత్రపటాలను ఉంచారు. పిల్లలు బొమ్మలు చూస్తూ మన రాజ్యాంగ విశిష్టతను, మన దేశం గొప్పతనాన్ని అర్థం చేసుకున్నారు అని ప్రియదర్శిని బాలవిహార్ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ కేంద్ర దేవ్ తెలియజేశారు.

### అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి
## నివాళులు అర్పించిన పైడిమళ్ల సతీష్
### రాజ్యాంగ దినోత్సవం నేటికీ 75 ఏళ్లు పూర్తి



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవం న్యాయ, సాంఘిక, ఆర్థిక, రాజకీయ, బావ ప్రకటన, నమ్మకం, విశ్వాసం, గౌరవం, స్వేచ్ఛాబావన, సమానత్వం, అవకాశాలను పెంచుట, సౌభ్రాతృత్వం, వ్యక్తి హెూదా, జాతిఐక్యత, సమగ్రతను, పెంపొందించుటే రాజ్యాంగం ఉద్దేశం దీనిని గౌరవించడం మనందరిబాధ్యతదీన్ని మండపేట ఏడవ వార్డు ఇంచార్జ్ జనసేన పార్టీ కార్యకర్త పైడిమల సతీషు పేర్కొన్నారు. నేటికీ రాజ్యాంగం పుట్టి 75 ఏళ్లు పూర్తవుతుందని ఈ సందర్భంగా ఏడవ వార్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పైడిమల సతీషు పూలమాల వేసి నివాళులర్పించారు.

## టిడ్కోను సందర్శించిన పురపాలక కమిషనర్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దేవర్లంక -టిడ్కో భవనసముదాయాన్ని అమలాపురం పురపాలక కమిషనర్ కే.వి.ఆర్. రాజు మంగళ వారం సందర్శించారు.సీనియర్ జర్నలిస్ట్ గారపాటి పండుబాబు ప్లాట్ లో వాటర్ లీకేజి సమస్య వలన ప్లాట్ లో వాటర్ నిండడంతో ప్లాట్ ను కమీషనర్ వచ్చి పరిశీలించారు. అయన వెంట పురపాలక ఇంజనిరింగ్, టి డ్కో ఇంచార్జి కూడా వున్నారు. ప్లాట్ పరిశీలించి, సమస్య అడిగి తెలుసుకున్నారు. సమస్య పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు.డ్రైన్ సదుపాయం, వాహనాలు పార్కింగ్,ఇతరసమస్యలు పై అధికారులతో చర్చించారు. కమిషనరు కె వి అర్ రాజు, టిడ్ కో స్పెషలిస్ట్ డాక్టర్ డి.లలితకుమారి, మున్సిపల్ ఏ ఇ వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, టిడ్ కో లబ్ధి దారులు గారపాటి పండుబాబు, ఉప్పాడ నూకరత్నం, మరియు గారపాటి భాగ్యలక్ష్మి,అప్పరెడ్డి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com